కదిలించే వార్త తెలుగు దినపత్రిక
శనివారం- 22 - నవంబర్- 2025

మొదటి పేజి తరువాయి

# పాకిస్థాన్‌లోని కంపెనీలో బాయిలర్ పేలి 15 మంది మృతి

ఢిల్లి : పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో గల ఒక జిగురు తయారీ కర్మాగారంలో బాయిలర్ పేలిన ఘటనలో దాదాపు 15 మంది కార్మికులు మరణించగా, ఏడుగురు గాయపడ్డారు. ఈ దుర్ఘటన లాహోర్ నుంచి 130 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫైసలాబాద్ జిల్లాలో ఉదయం సంభవించింది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, శిథిలాల కింద మరికొంతమంది ఉండి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటన జరిగిన వెంటనే ఫ్యాక్టరీ యజమాని పరారీ కాగా, మేనేజర్‌ను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పేలుడు తీవ్రత అధికంగా ఉండటం వల్ల సమీపంలోని భవనాలు కూడా దెబ్బతిన్నాయని ఫైసలాబాద్ డిప్యూటీ కమిషనర్ రాజా జహంగీర్ అన్వర్ మీడియాకు వెల్లడించారు. సహాయక బృందాలు ఇప్పటివరకు శిథిలాల నుంచి 15 మృతదేహాలను వెలికి తీశాయని, గాయపడిన వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించామని ఆయన తెలిపారు. జిల్లా యంత్రాంగం మొత్తం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ దుర్ఘటనలో ప్రాణనష్టం సంభవించినందుకు పంజాబ్ ముఖ్యమంత్రి మరియం నవాజ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ ప్రమాదంపై ఫైసలాబాద్ కమిషనర్ నుంచి నివేదిక కోరినట్లు తెలిపారు.

# ఈసీకి మమతా బెనర్జీ లేఖ.. 'ఎక్స్' వేదికగా కౌంటర్ ఇచ్చిన అమిత్ షా

అన్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఉద్దేశించి ఆయన పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేసినట్టు తెలుస్తోంది. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై మమతా బెనర్జీ సీఈసీ జ్ఞానేశ్వర్‌కు లేఖ రాసిన నేపథ్యంలో అమిత్ షా 'ఎక్స్' వేదికగా ఈ విధంగా స్పందించారు. కొన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు చొరబాటుదారులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చొరబాటుదారులను అడ్డుకోవడం దేశ భద్రతకు ఎంతో కీలకమని ఆయన నొక్కి చెప్పారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు చొరబాట్లను నిరోధించాల్సిన అవసరం ఉందని అన్నారు. కానీ, కొన్ని రాజకీయ పార్టీలు చొరబాటుదారులను సమర్థించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. అయితే, ఆయన నేరుగా మమతా బెనర్జీ పేరును ప్రస్తావించలేదు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిలిపివేయాలని విపక్షాల నుంచి డిమాండ్లు వస్తోన్న విషయం తెలిసిందే. ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ మమతా బెనర్జీ సీఈసీకి లేఖ రాశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ బెంగాల్‌లో అరాచకంగా, బలవంతంగా, ప్రమాదకరంగా సాగుతోందని ఆమె ఆరోపించారు. ప్రణాళిక లేకుండా, స్పష్టమైన సమాచారం లేకుండానే ఎస్ఐఆర్ రుద్దుతున్నారని మండిపడ్డారు. ఎస్ఐఆర్‌లో పాల్గొంటున్న అధికారులు అసాధారణ పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని అన్నారు.

# తీవ్ర అన్యాయం జరుగుతోంది.. వాదనలు వినిపించండి: చంద్రబాబుకు జగన్ లేఖ

1996లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా మాత్రమే కాకుండా యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా చంద్రబాబు పని చేశారని, ఆసయంలోనే ఆల్మట్టి ఆనకట్ట ఎత్తును 519.6 మీటర్ల నుంచి 524.25 మీటర్లకు పెంచే పనులు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. ఈ పరిణామం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హక్కులను తీవ్రంగా దెబ్బతీస్తుందని అప్పటి ప్రతి పక్ష నాయకులు ఆందోళన వ్యక్తం చేశారని, అయినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టించుకోదని తెలిపారు. టీడీపీ ప్రభుత్వ నిజాయితీ లేని వైఖరి కారణంగానే, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కర్ణాటకకు ఆల్మట్టి ఆనకట్ట ఎత్తును పెంచడానికి అనుమతి ఇచ్చిందన్నారు. 2014లో ఏర్పడిన టీడీపీ ప్రభుత్వం కృష్ణా నదీ జలాలపై రాష్ట్ర హక్కులను తెలంగాణకు వదులుకుందని లేఖలో పేర్కొన్నారు.

త్వరలో రాష్ట్రానికి కుంకీ ఏనుగులు.. తొలి బ్యాచ్ ఆపరేషన్ ఆ జిల్లాలోనే..?

మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఆంధ్రప్రదేశ్ ఈ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది, దీనిలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవాలి. ఈ కీలక సమయంలో టిడిపి సంకీర్ణ ప్రభుత్వం రాష్ట్రం పట్ల నిబద్ధతను చూపించాలి. కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను కాపాడాలి. బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 512 టిఎంసి నికర నీటిలో ఒక టిఎంసి అయినా కోల్పోయే పరిస్థితి తలెత్తినా, దానికి టిడిపి ప్రభుత్వమే బాధ్యత వహించాలి." అని లేఖలో జగన్ డిమాండ్ చేశారు.

# ఏపీలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల... మార్చి 16 నుంచి ఎగ్జామ్స్

ఆంధ్రప్రదేశ్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల షెడ్యూల్‌ను సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు శుక్రవారం ప్రకటించింది. ఈ పరీక్షలను మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహించనున్నట్లు బోర్డు వెల్లడించింది. ప్రతిరోజూ ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ ప్రకటనతో విద్యార్థులకు పరీక్షల సన్నద్ధతపై స్పష్టత వచ్చింది. హాల్ టికెట్లు, ఇతర వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

### పరీక్షల తేదీల పూర్తి వివరాలు

మార్చి 16: ఫస్ట్ లాంగ్వేజ్ (పేపర్-1) మార్చి 18: సెకండ్ లాంగ్వేజ్ మార్చి 20: ఇంగ్లీష్ మార్చి 23: గణితం మార్చి 25: ఫిజిక్స్ (భౌతికశాస్త్రం) మార్చి 28: బయాలజీ (జీవశాస్త్రం) మార్చి 30: సోషల్ స్టడీస్ (సాంఘికశాస్త్రం) మార్చి 31: ఫస్ట్ లాంగ్వేజ్ (కాంపోజిట్ పేపర్-2) ఏప్రిల్ 1: సెకండ్ లాంగ్వేజ్ (పేపర్-2)

# ఇంత జరుగుతున్నా సబిత ఇంద్రారెడ్డి స్పందించకపోవడం దారుణం

హైదరాబాద్: మాజీ మంత్రి, మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో సబితా ఇంద్రారెడ్డి అనుచరులే చెరువులను కబ్జా చేస్తున్నారని ఆమె ఆరోపించారు. కబ్జాలపై ఆమె స్పందించకపోవడం దారుణమని కవిత విమర్శించారు. హైడ్రా కూడా కబ్జాలను పట్టించుకోవడం లేదని ఆమె అన్నారు. మహేశ్వరంలోని రావిర్యాల, మంత్రాల చెరువులలో సబితా ఇంద్రారెడ్డి అనుచరులు కబ్జాలకు పాల్పడుతున్నారని, కానీ హైడ్రా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలని ఆమె నిలదీశారు. ముమ్ముందు ఈ కబ్జాలకు సంబంధించి పూర్తి వివరాలను హైడ్రాకు సమర్పిస్తామని, వారు ఏం చర్యలు తీసుకుంటారో చూస్తామని అన్నారు. హైడ్రా ప్రత్యేకంగా సర్టిఫైడ్ ఏజెన్సీగా ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు. కబ్జాలకు సంబంధించిన వివరాలను హైడ్రాకు ఇస్తే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి వెళతారేమోనని ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల తర్వాత రంగారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరు, ముగ్గురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తనకు తెలిసిందని ఆమె అన్నారు.

# కర్ణాటక సీఎం మార్పు అంశం... కీలక వ్యాఖ్యలు చేసిన డీకే శివకుమార్



ఎవరో కొంతమంది మాత్రమే కాదని, కాంగ్రెస్ పార్టీకి చెందిన 140 మంది ఎమ్మెల్యేలు కూడా తనవారే అని ఆయన వ్యాఖ్యానించారు. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని సిద్ధరామయ్య చెప్పారని, ఈ నేపథ్యంలో పలువురు ఎమ్మెల్యేలు ఢిల్లీలో అధిష్ఠానం పెద్దలను కలిశారని ఆయన అన్నారు. వారు మంత్రి పదవుల కోసమే కలిసి ఉంటారని, అది సహజమేనని, ఇందులో తనకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. మంత్రి పదవి కోసం వారు ముఖ్యమంత్రిని కూడా కలిశారని, అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు తమంతట తామే వెళ్లారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 140 మంది ఎమ్మెల్యేలు మంత్రి పదవులకు అర్హులేనని, వారికి ఏ బాధ్యత అయినా అప్పగించవచ్చని శివకుమార్ అన్నారు. ఐదేళ్లు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని సిద్ధరామయ్య స్పష్టం చేశారని, ఆయనకు తాను శుభాకాంక్షలు చెబుతున్నానని అన్నారు. మేమంతా కలిసి పనిచేస్తామని అన్నారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశం తరచూ చర్చనీయాంశంగా మారుతోంది. డీకే శివకుమార్ వర్గానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు ఢిల్లీ బాట పట్టడంతో తాజాగా మరోసారి కర్ణాటక రాజకీయాలు వేడెక్కాయి. సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో డీకే శివకుమార్‌కు అవకాశం ఇవ్వాలని ఆయన వర్గం కోరుకుంటోంది. ఈ మేరకు అధిష్ఠానంపై ఒత్తిడి తేవడానికి ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లారు. ఈరోజు డీకే శివకుమార్ వర్గం ఎమ్మెల్యేల బృందం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

సీఎం మార్పు ప్రచారాన్ని కొట్టిపారేసిన సుర్జేవాలా

నాయకత్వ మార్పుపై జరుగుతున్న ప్రచారాన్ని ఏఐసీసీ జనరల్ సెక్రటరీ రణ?దీప్ సుర్జేవాలా తోసిపుచ్చారు. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వానికి బీజేపీ చేస్తున్న దుష్ప్రచారమని ఆయన ఆరోపించారు. సిద్ధరామయ్య, శివకుమార్‌లతో తాను చర్చలు జరిపానని కూడా ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మార్పు అంటూ పార్టీకి చెందిన వారెవరూ బహిరంగ ప్రకటనలు చేయవద్దని ఆయన హెచ్చరించారు.

స్పందించిన సిద్ధరామయ్య

నాయకత్వ మార్పుపై పార్టీ అధిష్ఠానం మాత్రమే నిర్ణయం తీసుకుంటుందని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఖర్గే, గాంధీల నిర్ణయమే శిరోధార్యమని అన్నారు. అధిష్ఠానం మాటకు తాను, డీకే శివకుమార్ కట్టుబడి ఉంటామని తెలిపారు. మరోవైపు, ఈరోజు ఉదయం సిద్ధరామయ్య పార్టీ అధినేత ఖర్గేకు ఫోన్ చేశారు. నిత్యం ముఖ్యమంత్రి మార్పు అంశంపై మాట్లాడుతుండటం రాష్ట్రంలో పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తోందని ఆయన వివరించారు. ఈ అంశానికి తెరదించుతామని ఖర్గే ఆయనకు హామీ ఇచ్చారు.

# బ్లూ ఎకానమీలో దేశంలోనే ఏపీనే ఫస్ట్ - జీఎస్‌డీపీలోనూ నెం.1: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. వేట నిషేధ సమయంలో భృతిని రూ.20 వేలకు పెంచామని గుర్తు చేశారు. మత్స్య సంపద ఉత్పత్తిలోనూ రాష్ట్రాన్ని అగ్రపథాన నిలుపుతామన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక : గంగపుత్రుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మత్స్యకారులు%-%ఆక్వా ఫార్మర్లు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అన్నారు. మత్స్య ఉత్పత్తి పెంపు, ఆధునిక సాంకేతికత ప్రోత్సాహం కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. స్థిరత్వం, సమతుల్యత, నాణ్యత, నీలి విప్లవం సాధించే మార్గం అంతర్జాతీయ పోటీకి ఆక్వా రంగాన్ని సిద్ధం చేసే ప్రణాళికలు వేస్తున్నామని తెలిపారు. మత్స్యకారులకు, ఆక్వా ఫార్మర్లకు ప్రపంచ మత్స్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సమగ్ర సర్వేకు ప్రభుత్వం శ్రీకారం : మరోవైపు మత్స్యకారుల సర్వోతోముఖాభివృద్ధికి తోడ్పాటునందించేందుకు ఉద్దేశించిన సమగ్ర సర్వేకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మెరైన్ ఫిషరీస్ సెన్సస్-2025 పేరిట కేంద్ర మత్స్యశాఖ అధికారులు పూర్తి వివరాలు సేకరించేందుకు అయిదేళ్లకొకసారి గణన నిర్వహిస్తున్నారు. వేట సాగించే మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయంతోపాటు రాయితీపై డీజిల్, పడవలు, వలలు, వివిధ పరికరాలు అందిస్తున్నారు. సర్వే డిసెంబరు 18వ తేదీతో పూర్తి కానుంది. వాస్తవ జీవన స్థితిగతులపై : మత్స్యకారుల గణనలో వాస్తవ జీవన స్థితిగతులను తేల్చనున్నారు. ఈ వృత్తిపై ఆధారపడి ఎంతమంది ఉన్నారు? ఇతర వృత్తుల్లో ఎందరున్నారు? అందులో ఎంత మందికి మత్స్యకార సంక్షేమ పథకాలు అందుతున్నాయి? అక్షరాస్యులెందరు? వృత్తి ద్వారా వచ్చే ఆదాయమెంత? ఖర్చులు, తదితర అంశాలపై దృష్టిసారించనున్నారు. వీటితోపాటు బోట్ల వివరాలు సైతం లెక్కించనున్నారు. మొత్తం 177 అంశాలపై వివరాలు సేకరిస్తున్నారు. ఆయా వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తున్నారు. యానిమేటర్లను నియమించి : సర్వేను పక్కాగా, పారదర్శకంగా నిర్వహించేందుకు మత్స్యకార ప్రాంతాల్లో పరిస్థితులపై అవగాహన కలిగినవారినే సిబ్బందిగా నియమించారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన స్థానిక యువతీ, యువకులను ఎంపిక చేశారు. ఒక్కొక్కరికి 500 కుటుంబాలు కేటాయించగా, ఒక్కో కుటుంబానికి రూ.50 చొప్పున సర్వే సిబ్బందికి చెల్లించ నున్నారు. మత్స్యకారుల జీవన ప్రమాణాల వృద్ధికి సర్వే దోహదపడనున్నట్లు అధికార యంత్రాంగం చెబుతోంది. రాష్ట్రంలో మత్స్య దిగుబడుల్లో విశాఖ హార్బర్ కీలక పాత్ర పోషిస్తోంది. సముద్ర జలాల్లో మత్స్యవేటకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తాజాగా సడలించిన నిబంధనలు కూడా ఎంతగానో ఉపకరించనున్నాయి. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు రాయతీలు, ఆర్థిక సహకారం అందిస్తు ప్రోత్సహిస్తున్నాయి.

# జీ20 సమ్మిట్‌కు ట్రంప్ వెళ్లనందుకే మోదీ హాజరవుతున్నారు

మొదటి పేజి తరువాయి



జీ-20 శిఖరాగ్ర సమావేశాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెళ్లనందుకే ప్రధాని మోదీ హాజరవుతున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శించారు. ఇటీవలే మలేసియాలోని కౌలాలంపూర్ వేదికగా జరిగిన ఆసియాన్ సమ్మిట్?కు డొనాల్డ్ ట్రంప్‌తో ముఖాముఖి సంభాషణను తప్పించుకోవడానికి ప్రధాని మోదీ వెళ్లలేదని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్?లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనపై జైరాం రమేశ్ ట్వీట్ చేశారు. "ప్రధాని మోదీ దక్షిణాఫ్రికాలో జరగబోయే జీ20 శిఖరాగ్ర సమావేశానికి హాజరవుతున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ శిఖరాగ్ర సమావేశాన్ని బహిష్కరించడంతో ప్రధాని మోదీ సేఫ్ అయ్యారు. కొన్ని రోజుల క్రితం ఇండియా-ఆసియాన్ శిఖరాగ్ర సమావేశం కోసం మోదీ కౌలాలంపూర్?కు వెళ్లలేదని మర్చిపోకండి. ఎందుకంటే ఆ సమ్మిట్?కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హాజరయ్యారు. ట్రంప్ నుంచి తప్పించుకునేందుకు ఆసియాన్ సమ్మిట్?కు మోదీ హాజరుకాలేదు. దక్షిణాఫ్రికాలో జరగబోయే జీ20 థీమ్? సంఘీభావం, సమానత్వం, స్థిరత్వం. అయితే అమెరికా ఈ జీ20 సమావేశాన్ని వ్యతిరేకిస్తుందని యూఎస్ విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో చెప్పడం అసాధారణం. యాదృచ్ఛికంగా మే 10వ తేదీ సాయంత్రం 5.37 గంటలకు ఆపరేషన్ సిందూర్‌ను అకస్మాత్తుగా నిలిపివేస్తున్నట్లు ప్రపంచానికి తెలియజేసిన మొట్టమొదటి వ్యక్తి కూడా అదే మార్కో రూబియో."అని జైరాం రమేశ్ పోస్టులో పేర్కొన్నారు.

ఆ సమ్మిట్?లో మోదీ పాల్గొంటారా? : జైరాం రమేశ్

2026లో అమెరికా ఆతిథ్యం ఇవ్వనున్న తదుపరి జీ20 శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొంటారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారిందని జైరాం రమేశ్ ఎద్దేవా చేశారు. "జీ20 అధ్యక్ష పదవి ఏటా రొటేషన్ అవుతుంది. 2023 నవంబరులో ఇండోనేసియా నుంచి భారత్ జీ20 పగ్గాలను స్వీకరించింది. 2024లో భారత్ బ్రెజిల్‌కు జీ20 పగ్గాలు అప్పగించింది. ఈ ఏడాది జీ20 పగ్గాలను అమెరికాకు దక్షిణాఫ్రికా అప్పగిస్తుంది. వచ్చే ఏడాది తదుపరి %+%20 శిఖరాగ్ర సమావేశం అమెరికాలో జరుగుతుంది. అప్పటికి బహుశా అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం పూర్తవుతుంది. అయితే గత ఏడు నెలల్లో తానే ఆపరేషన్ సిందూర్?ను నిలిపివేసినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 61సార్లు చెప్పారు. రాబోయే ఏడాదిలో ఆయన ఆ వాదనను ఎన్నిసార్లు పునరావృతం చేస్తారో ఊహించుకోండి. వచ్చే ఏడాది జీ20 సమావేశంలో పాల్గొని తన మంచి స్నేహితుడితో సంబంధాలను మోదీ మెరుగుపర్చుకుంటారా? లేదా కరచాలనాలకే మాత్రమే పరిమితమవుతారా? అని తెలుస్తుంది. అసలు జీ20 సమావేశానికి వెళ్తారో లేదో వెల్లడవుతుంది. కాలమే అన్నింటినీ నిర్ణయిస్తుంది" అని జైరాం రమేశ్ తెలిపారు.

### దక్షిణాఫ్రికాకు మోదీ

దక్షిణాఫ్రికా వేదికగా జరగనున్న జీ-20 దేశాల శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావడానికి ప్రధాని మోదీ శుక్రవారం జోహన్నెస్ బర్గ్‌కు బయలుదేరారు. ఈ క్రమంలో ఆయన కీలక ప్రకటన చేశారు. ఆఫ్రికాలో జరుగుతున్న జీ20 సమ్మిట్?ను ప్రత్యేక శిఖరాగ్ర సమావేశంగా అభివర్ణించారు. అలాగే దక్షిణాఫ్రికాలోని ప్రవాస భారతీయులను కలిసేందుకు ఉత్సాహంగా ఉన్నానని అన్నారు. ప్రవాసులతో తన రాబోయే సంభాషణను వ్యక్తిగత ఆప్యాయత, సాంస్కృతిక అనుసంధాన క్షణంగా అభివర్ణించారు. "దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్ బర్గ్‌లో జరిగే జీ20 శిఖరాగ్ర సమావేశానికి హాజరవుతాను. ఈ జీ20 సమ్మిట్ ఆఫ్రికాలో జరుగుతున్నందున ఇది చాలా ప్రత్యేకమైన శిఖరాగ్ర సమావేశం. అక్కడ ప్రపంచంలోని పలు అంశాలు, సమస్యల గురించి చర్చిస్తాం. శిఖరాగ్ర సమావేశంలో వివిధ ప్రపంచ నాయకులను కలుస్తాను. ఈ ఏడాది జీ20 థీమ్ సంఘీభావం, సమానత్వం, స్థిరత్వం. వసుధైవ కుటుంబం, ఒకే భూమి- ఒకే కుటుంబం- ఒకే భవిష్యత్తు అనే భారత్ దార్శనికతకు అనుగుణంగా నేను ఈ సమ్మిట్‌లో దేశం వాణిని వినిపించడానికి ప్రయత్నిస్తాను." అని మోదీ ప్రకటన విడుదల చేశారు.

### అమెరికా బాయ్ కాట్

దక్షిణాఫ్రికాలో జరిగే జీ20 సమ్మిట్?లో జరిగే అధికారిక చర్చల్లో అమెరికా పాల్గొనడం లేదని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ తెలిపారు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా అమెరికా గురించి ప్రతికూలంగా మాట్లాడుతున్నారని, అలాంటి భాషను యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆయన బృందం అభినందించదని అన్నారు. జీ20కి అమెరికా ఆతిథ్యమిస్తుందని గుర్తించడానికి మాత్రమే దక్షిణాఫ్రికాలో అమెరికా రాయబారి ఉన్నారని పేర్కొన్నారు. సౌతాఫ్రికా అధ్యక్షుడు చెబుతున్నట్లు, అధికారిక చర్చల్లో పాల్గొనడానికి కాదన్నారు. కాగా, ఈ జీ20 సదస్సుకు అమెరికా నుంచి ఎవరూ హాజరు కాబోరని ఇటీవల యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. దక్షిణాఫ్రికాలో మైనారిటీలైన శ్వేతజాతి రైతులను చూస్తున్న తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. అలాగే దక్షిణాఫ్రికాను జీ20 గ్రూప్ నుంచి తొలగించాలని కోరారు.

# దుబాయ్ ఎయిర్ షోలో కూలిన భారత యుద్ధ విమానం 'తేజస్'

మొదటి పేజి తరువాయి

మంటలు చెలరేగి ఫైటర్ జెట్ పూర్తిగా దగ్ధమైంది. ఘటనాస్థలంలో భారీగా పొగలు అలుముకున్నాయి. తీవ్ర గాయాలతో పైలట్ ప్రాణాలు కోల్పోయారు. పైలట్ మృతిని భారత వైమానిక దళం ధ్రువీకరించింది. భారత వాయుసేనలో వినియోగిస్తున్న తేలికపాటి యుద్ధ విమానం తేజస్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటల 40 నిమిషాల సమయంలో ప్రదర్శన చేస్తూ కూలిపోయింది. ఈ ప్రమాదంలో పైలట్ మృతి చెందారు. ఈ ఘటనపై భారత వైమానక దళం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. పైలట్ కుటుంబానికి సానుభూతి ప్రకటించింది. ఈ ప్రమాదానికి గల కారణంపై విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపింది. "దుబాయ్ ఎయిర్‌షోలో తేజస్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో పైలట్‌కు తీవ్ర గాయాలై మృతిచెందడం దిగ్భ్రాంతికరం. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. ఈ కష్ట సమయంలో పైలట్ కుటుంబానికి అండగా ఉంటాం. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపడుతాం."

**భారత వాయుసేన**



### ఆకాశాన్ని అలుముకున్న నల్లటి పొగ

ఫైటర్ జెట్ కూలిన నేపథ్యంలో విన్యాసాలు జరుగుతున్న దుబాయ్ వరల్డ్ సెంట్రల్?లోని అల్ మక్తూమ్ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద నల్లటి పొగ ఆకాశాన్ని అలుముకుంది. ఈ క్రమంలో ఒక్కసారిగా సైరన్లు మోగాయి. యుద్ధ విమానం ఒక్కసారిగా కూలి మంటలు చెలరేగిన దృశ్యాలు సోషల్? మీడియాలో వైరల్‌గా మారాయి. నెగెటివ్ జీ-ఫోర్స్ టర్న్ నుంచి పైలట్ యుద్ధవిమానాన్ని వెనక్కి మళ్లించే క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రపంచంలోనే అతిపెద్ద వైమానిక ప్రదర్శన అయిన దుబాయ్ ఎయిర్‌షోలో ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలకు చెందిన విమానయాన సంస్థలు ఈ ఎయిర్‌షోలో పాల్గొని సందడి చేస్తాయి.

### భారీగా తేజస్ విమానాల కొనుగోళ్లకు ఆర్డర్లు

తేజస్ యుద్ధ విమానం హిందుస్థాన్ ఎరోనాటిక్స్ లిమిటెడ్-లో తయారైంది. ఇది పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన 4.5వ తరం ఫైటర్‌జెట్. భారత్ తయారు చేసిన తొలితరం యుద్ధ విమానం తేజస్ ఎంకే 1భారీగా తేజస్ విమానాల కొనుగోళ్లకు ఇప్పటికే వైమానిక దళం ఆర్డర్లు ఇచ్చింది. 350కి పైగా తేజస్ విమానాలను ఇండక్ట్ చేసుకునేందుకు సిద్ధమైంది. గత అక్టోబర్‌లో 2 విమానాలను వైమానికదళానికి అందించింది.

### తేజస్ ప్రమాదానికి గురవడం ఇది రెండోసారి

కాగా, ఈ యుద్ధ విమానాలు ప్రమాదానికి గురవడం ఇది రెండోసారి. అంతకుముందు ఈ ఏడాది మార్చిలో రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో తేజస్ ఫైటర్ జెట్ శిక్షణ సార్టీలో ఉండగా కూలిపోయింది. ఆ ఘటనలో పైలట్ సురక్షితంగా బయటపడ్డారు.

# ఇండస్ట్రీయల్ పాలసీపై కేటీఆర్ అవాస్తవాలు చెప్పారు..

హైదరాబాద్, నవంబరు21 తెలంగాణలో గత కేసీఆర్ ప్రభుత్వం ఆర్థిక ఆరాచకానికి పాల్పడిందని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆరోపణలు చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ ఆలోచనలో ఇంకా మార్పు రావడం లేదని మండిపడ్డారు. ఇండస్ట్రీయల్ పాలసీపై కాంగ్రెస్ ప్రభుత్వం గురించి కేటీఆర్ అవాస్తవాలు చెప్పారని ఫైర్ అయ్యారు. ఇండస్ట్రీయల్ పాలసీపై కేటీఆర్ దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇవాళ(శుక్రవారం) తెలంగాణ సచివాలయంలో మీడియాతో మాట్లాడారు మంత్రి శ్రీధర్ బాబు.



### బీఆర్ఎస్ హయాంలో జీవోలు..

లీజ్ భూములను ఫ్రీ హోల్డ్ చేయాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జీవోలు తెచ్చారని గుర్తుచేశారు. ఫ్రీ హోల్డ్ భూములకు ఇన్ఫాక్ట్ ఫీజు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చే ప్రయత్నం చేస్తోందని స్పష్టం చేశారు. కేటీఆర్ చెప్పే 30శాతం భూమి విలువ కాదని... కేవలం కన్వర్షన్ ఫీజు మాత్రమేనని తేల్చిచెప్పారు. ఫ్రీ హోల్డ్‌కు... లీజు భూములకు సంబంధం లేకుండా కేటీఆర్ వ్యాఖ్యలు చేశారని దుయ్యబట్టారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో తెచ్చిన జీవోలను ఇప్పుడు అమలు చేస్తున్నామని వివరించారు. ఇండస్ట్రీయల్ పాలసీపై కేటీఆర్ వ్యాఖ్యలు అడ్డగోలుగా ఉన్నాయని మండిపడ్డారు. తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు అవాస్తవాలని ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహించారు. కన్వర్షన్‌కు... భూమికి లింక్ పెట్టి రాజకీయం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి శ్రీధర్ బాబు.

### బెదిరింపులకు పాల్పడుతున్నారు..

'గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక భూములు కన్వర్షన్ చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా బీఆర్ఎస్ నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. పరిశ్రమలు కావాలి అనుకునే వాళ్లే దరఖాస్తు చేసుకోవచ్చు. కేటీఆర్ చెప్పిన పేర్ల కలిగిన వాళ్లు ప్రభుత్వంలో లేరని.. వారితో ఎంవోయూ చేసుకున్నట్లు నిరూపిస్తే మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఆధారాలు లేకుండా నిరాధారమైన ఆరోపణలు చేయొద్దు. జూబ్లీహిల్స్‌లో ఓడిపోయిన తర్వాత బీఆర్ఎస్ నేతలకు పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీ అవ్వకుండా బీఆర్ఎస్ అడ్డుపడుతుంది. సొంత భూములు ఉన్న వాళ్లు కన్వర్షన్ చేసుకోవచ్చు. కేటీఆర్ గాలి మాటలు మానుకోవాలి. కన్వర్షన్ వల్ల రూ.4 వేల కోట్ల నుంచి రూ.5వేల కోట్లు వస్తుందని అంచనా వేస్తున్నాం' అని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

### కేటీఆర్ పొంతన లేకుండా మాట్లాడుతున్నారు..

'ఫ్రీ హోల్డ్, లీజ్ ల్యాండ్ మధ్య పొంతన లేకుండా కేటీఆర్ మాట్లాడారు. అర్థవంతమైన చర్చ మొదలు పెడితే సమాధానం చెప్పొచ్చు కానీ అవాస్తవాలు ప్రచారం చేయడంలో మీ తర్వాతే ఎవరైనా... ఇష్టారాజ్యంగా కేటీఆర్ మాట్లాడుతున్నారు. ప్రభుత్వ భూములకు సంబంధించి గత ప్రభుత్వం ఒక గ్రిడ్ పాలసీ తెచ్చింది. వారు అప్పుడు చేసిన పనులన్నీ బయటకు తీయాల్సి ఉంది. అప్పుడు కన్వర్షన్ ఫీజు తీసుకుని పాలసీ తెచ్చారు.. మరి ఇందులో ఎన్ని లక్షల కోట్ల మతలబు ఉందో కేటీఆర్ చెప్పాలి. ఆనాడు ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా రాష్ట్ర గౌరవం గురించి ఆలోచించి భయాందోళనలు సృష్టించలేదు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా ఆదాయ వనరులకు గండి పెట్టాలని బీఆర్ఎస్ చూస్తోంది' అని మంత్రి శ్రీధర్ బాబు ధ్వజమెత్తారు.

### బీఆర్ఎస్‌కు పగలే చుక్కలు..

'పరిశ్రమలు కావాల్సిన వారు ఫీజు కట్టుకుంటారు. ఆధారాలు ఉంటే మాట్లాడండి. కేటీఆర్ చెప్పిన పేర్లు ఉన్న వారు ప్రభుత్వంలో లేరు. ఎవరితో ఒప్పందం చేసుకున్నామో ఆధారాలు బయట పెట్టండి.. మేం ఎలాంటి చర్యలు తీసుకుంటామో చూడండి. జూబ్లీహిల్స్‌లో ఓడిపోయినప్పటి నుంచి బీఆర్ఎస్‌కు పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. అందుకే ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. మీరు చేస్తే ఏదైనా మంచిది. కానీ మా ప్రభుత్వ ఆలోచన.. పెట్టుబడులు రావాలి, ఉపాధి అవకాశాలు పెంచాలని ఆలోచన చేస్తున్నాం. మా ప్రభుత్వం హైదరాబాద్‌ని గ్లోబల్ సిటీ చేయాలని చేస్తున్న ఆలోచనలని అడ్డుకోవాలని బీఆర్ఎస్ నేతలు చూస్తున్నారు' అని మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

## పీకే జీరో నుంచి హీరో కాగలడా

అధునాతన సామాజిక మాధ్యమాల యుగం మనది. మేధాపరమైన చర్చ కంటే%-% ఒక చిన్న, పదునైన సౌండ్‌బైట్ అత్యంత ప్రభావశీలంగా ఉంటుంది. కనుకనే బిహార్‌లో ఓట్ల లెక్కింపు రోజున, సంచలనాత్మక ఫలితాలపై నా వార్తా వ్యాఖ్య ప్రారంభమవనున్నదని సూచిస్తూ నేను చేసిన ఒక వ్యాఖ్యకు సంబంధించిన వీడియో క్లిప్ ఒకటి వెన్వెంటనే వైరల్ అయింది. బిహార్ ప్రజాస్వామ్య పోరులో హీరోగా ప్రభవించవలసిన జన్‌సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ జీరోగా ఉండిపోయాడనేదే నేను చేసిన వ్యాఖ్య. అవును, ఆ వ్యూహ శూరుడు విజయ శూన్యుడుగా మిగిలిపోయాడు మరి. 2014 సార్వత్రిక ఎన్నికలలో నరేంద్ర మోదీ ప్రచార వ్యూహాలను రచించి, పీకేగా భారతీయ జనతా పార్టీ శ్రేణులలో ఆదరాభిమానాలు పొందిన ప్రతిభాశాలి ప్రశాంత్ కిశోర్. మోదీ కొలువును వీడి, సొంత మార్గంలో ముందుకు సాగిన అదే పీకే, బిహార్‌లో తనకొక రాజకీయ భవిష్యత్తును నిర్మించుకునేందుకు తొలిసారి ప్రయత్నించి, ఘోరంగా విఫలమవడం బీజేపీ శ్రేణులను అమితంగా ఆనందభరితులను చేసింది. అదలావుంచితే పీకే పరాజయంపై నా వ్యాఖ్య ఆయన మద్దతుదారులకు ఏ మాత్రమూ నచ్చలేదు. నాపై కొండెత్తున మండిపడ్డారు. నేనా వ్యాఖ్యను ఎటువంటి దురుద్దేశంతోనూ చేయలేదు. ఇది స్పష్టం. పీకే అభిమానులు నన్ను తప్పుగా అర్థం చేసుకున్నారు. వివిధ పార్టీలకు ఎన్నికల వ్యూహాలను రూపొందించి, వాటి విజయాలకు కారకుడైన ఈ ప్రతిభాశాలి, రాజకీయ నాయకుడుగా పరిణమించిన తరువాత ఆయన భవిష్యత్తుపై మీడియాలో అనేక ఊహాగానాలు సాగాయి. అంతిమంగా బిహార్ ఓటర్లు తమ తీర్పు చెప్పారు: జన్‌సురాజ్ పార్టీ ఒక్క సీటూ గెలుచుకోలేదు. కేవలం 3.4 శాతం ఓట్లు మాత్రమే కైవసం చేసుకోగలిగింది. ఈ నేపథ్యంలో అడగవలసిన సమంజసమైన ప్రశ్న: ఎన్నికల రాజకీయాలలో ఆయనకు తొట్టతొలుతనే విజయం ఎందుకు లభించలేదు? రాజకీయ నాయకుడుగా భవిష్యత్తు లేని వ్యక్తి అని పీకే గురించి ఒక నిశ్చిత అభిప్రాయానికి రావడం సరైన విషయమేనా? మన దేశంలో శీఘ్రంగా అధికారానికి రాగల ఒక కొత్త రాజకీయ పార్టీని నెలకొల్పడమనేది చాలా కష్టం. ఇటీవలి కాలంలో అటువంటి సాఫల్యాన్ని సాధించిన అసాధ్యుడు అరవింద్ కేజ్రీవాల్. ఆమ్ ఆద్మీ పార్టీని ప్రారంభించిన కొద్ది నెలల్లోనే ఆయన ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించగలిగారు. ఆ తరువాత పంజాబ్‌లో సైతం తన పార్టీకి అధికారాన్ని సాధించగలిగారు. 'అవినీతిపై భారత్ పోరు' ఉద్యమంలో కీలక పాత్ర వహించడం ద్వారా ఆమ్‌ఆద్మీ పార్టీ ఢిల్లీలో అధికారాన్ని సాధించుకున్నది. పంజాబ్‌లో అకాలీదళ్%-% బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనపై తీవ్ర అసంతృప్తికి లోనైన సిక్కు ఓటర్లు ఆమ్‌ఆద్మీ పార్టీకి పట్టంగట్టారు. పంజాబ్‌లో అధికారానికి వచ్చే నాటికే ఆమ్‌ఆద్మీ పార్టీ యశో కాంతులు మసకబారాయి. మరిన్ని రాష్ట్రాలలో ఆ పార్టీ విస్తరణ, అధికార సాధన అసాధ్యమైపోయింది. గత శతాబ్ది తుది దశకాలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్.టి రామారావు అనితర సాధ్యమైన రాజకీయ చరిత్ర సృష్టించారు. అదే కాలంలో అసోంలో వలసకారుల వ్యతిరేక ఉద్యమం నిర్వహించిన విద్యార్థులు 'అసోం గణ పరిషత్' అనే రాజకీయ పార్టీని స్థాపించి అధికారానికి వచ్చారు. అయితే వారి అధికార వెలుగులు ఎంతో కాలం ప్రకాశించలేదు. ఆ తరహా విజయాలు సాధించడం ప్రశాంత్ కిశోర్‌కు అసాధ్యం. ఎందుకని? సామాజిక జీవితంలోను, రాజకీయ వ్యవహారాలలోను కుల అనుబంధాలే ప్రథమ గణ్యత పొందే బిహార్ ఆయన రాజకీయ కర్మక్షేత్రం కావడమే. 2024లో గాంధీ జయంతి రోజున జన్‌సురాజ్ పార్టీని నెలకొల్పిన క్షణం నుంచి 2025 అసెంబ్లీ ఎన్నికల ప్రచార ఘట్టం ముగిసేదాకా ప్రశాంత్ కిశోర్ ప్రజల మధ్యే ఉంటూ వచ్చారు. బిహార్ నలుమూలలా పల్లె పల్లెనూ ఆయన సందర్శించారు. ప్రజలతో సంభాషిస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే వాటినెలా పరిష్కరిస్తుందో ఓటర్లకు ఓర్పుతో, నేర్పుగా వివరించారు. సకల సామాజిక వర్గాలకు ఆమోదయోగ్యమయ్యే రీతిలో జన్‌సురాజ్‌ను నిర్మించేందుకు ప్రాధాన్యమిచ్చారు నిజానికి ఆయన రాజకీయ పార్టీలకు ఎన్నికల వ్యూహాలను రూపొందించే వృత్తిలోనే కొనసాగి ఉంటే మరింతగా కోటీశ్వరుడు అయివుండేవారు. అయినా రాజకీయాలలోకి ప్రవేశించారు. వ్యక్తిగత ఆకాంక్ష, విజయగర్వాతిశయం, చిక్కులను ఎదుర్కొనే తెగువ.. కారణం ఏదైతేనేమి పీకే రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. అదీ ఒక అసాధారణ మార్గంలో. ఎనలేని ఆత్మవిశ్వాసంతో 'జన్‌సురాజ్'ను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు సాహసించారు. ఎంతో శ్రమించారు. ప్రజల ఆదరాభిమానాలను విశేషంగా సముపార్జించుకున్నారు. ప్చ్.. వాటిని ఓట్లుగా మార్చుకోవడంలో విఫలమయ్యారు. ఓట్లు డిజిటల్ విశ్వం నుంచి ఊడిపడవు. వీధులలో విశ్వసనీయత పొందితేనే అవి లభ్యమవుతాయి. అందుకు ప్రజల నమ్మకం పొందాలి. బహుజన్ సమాజ్ పార్టీని నెలకొల్పిన కాన్షీరామ్ శక్తిమంతుడు అయినప్పటికీ దేశ రాజకీయాలపై తనదైన ముద్ర వేసేందుకు ఆయనకు చాలా కాలం పట్టింది. ఆయన ఒకసారి సుప్రసిద్ధంగా ఇలా చెప్పారు: 'మొదటి ఎన్నికను ఓడిపోవడానికి పోరాడాను, ఇతరులను ఓడించడానికి రెండోదాన్ని పోరాడాను, మూడోది విజయం సాధించేందుకు పోరాడాను'.

# మళ్లీ మొదటికి!



రాష్ట్ర ప్రభుత్వాలకూ, గవర్నర్లకూ తలెత్తే వివాదాల విషయంలో చివరకు కేంద్ర ప్రభుత్వానిదే పైచేయి అయింది. శాసనసభలు ఆమోదించాక రాష్ట్ర ప్రభుత్వాలు పంపే బిల్లుల్ని నెలల తరబడి పెండింగ్‌లో ఉంచుకోవటాన్ని తప్పుబడుతూ మొన్న ఏప్రిల్‌లో తమ ద్విసభ్య ధర్మాసనం వెలువరించిన తీర్పును గురువారం సర్వోన్నత న్యాయస్థానపు రాజ్యాంగ ధర్మాసనం తప్పుబట్టింది. రాష్ట్రపతికీ, గవర్నర్లకూ గడువు విధించటం చెల్లదని అభిప్రాయపడింది. ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును నేరుగా ప్రస్తావించకుండా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 14 ప్రశ్నల రూపంలో సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయాన్ని కోరిన మీదట రాజ్యాంగ ధర్మాసనం తన ఉద్దేశాన్ని తెలియజేసింది. రాజ్యాంగ విధులు నిర్వర్తించే సందర్భంగా ఆచరణలో తలెత్తే సమస్యల విషయంలో ఏ పక్షానికీ గెలుపోటములుండవు. మూడు వ్యవస్థల్లో ఏ ఒక్కటి రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమైన ఆచరణ కనబరచకపోయినా అంతిమంగా నష్టపోయేది ప్రజలే. అలా చూస్తే రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయం కొంత నిరాశ కలిగిస్తుంది. గవర్నర్లకూ, ప్రభుత్వాలకూ తలెత్తే వివాదాలు జటిలమైనవి. ఎన్నికల సమయంలో పలు వాగ్దానాలు చేసి అధికారంలోకొచ్చిన పక్షం తన వాగ్దానాలు నెరవేర్చటం కోసం లేదా ప్రజల ప్రయోజనాల కోసం బిల్లులు తెస్తాయి. చట్టసభల్లో అవి ఆమోదం పొందు తాయి. తీరా గవర్నర్ల దగ్గర నెలల తరబడి పెండింగ్‌లో ఉండిపోతున్నాయి. మరి ప్రజలిచ్చిన రాజకీయాధికారం ఏమై పోవాలి? కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఒకే పార్టీ లేదా కూటమి పాలిస్తుంటే ఇలాంటి సమస్య తలెత్తదు. భిన్నమైన పరిస్థితులున్నప్పుడే ఇబ్బందులేర్పడుతున్నాయి. కేంద్రంలో యూపీఏ ఉన్నా, ఎన్డీయే ఉన్నా ఇదే ధోరణి. రాజ్యాంగ ధర్మాసనం కూడా ఈ సంగతిని గమనించింది. బిల్లుల్ని పరిశీలించటంలో రాష్ట్రపతి, గవర్నర్లు తీసుకునే వ్యవధికి ఒక స్థాయి 'స్థితిస్థాపకత' ఉంటుందని అంగీకరి స్తూనే దీర్ఘకాలం బిల్లును పెండింగ్‌లో పెట్టడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని చెప్పడం కొంతవరకూ రాష్ట్రాలకు ఊరట. రాష్ట్రపతి సంధించిన ప్రశ్నలపై అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నాం తప్ప ద్విసభ్య ధర్మాసనం లోగడ వెలువరించిన తీర్పుతో దీనికి సంబంధం లేదని రాజ్యాంగ ధర్మాసనం చెప్పడం గమనార్హం. గవర్నర్లు ఏళ్ల తరబడి బిల్లుల్ని పెండింగ్‌లో పెట్టి ప్రజల ద్వారా ఎన్నికైన చట్టసభల్ని నిరర్థకంగా మార్చడం సరికాదని సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో గవర్నర్లకు హితవు చెప్పింది. కానీ మారిందేమీ లేదు. అందుకే కావొచ్చు... ద్విసభ్య ధర్మాసనం రాజ్యాంగంలోని 142వ అధికరణం కింద తనకు దఖలు పడిన అధికారాలను వినియోగించుకుంటూ బిల్లు ఆమోదానికి గవర్నర్లకూ, రాష్ట్రపతికీ మూడు నెలల గడువు విధించి, ఆ తర్వాత ఆమోదం పొందినట్టే భావించాలన్నది. ఇది సరి కాదని, ఇలా చేయటమంటే ఒక రాజ్యాంగ వ్యవస్థ మరో రాజ్యాంగ వ్యవస్థ అధికారాలను చేతుల్లోకి తీసుకోవటమే అవుతుందని ధర్మాసనం తెలిపింది. అదే సమయంలో గవర్నర్లు బిల్లులపై ఏదో ఒకటి చెప్పటానికి 'హేతుబద్ధమైన వ్యవధి'కి మించి తీసుకుంటే మాత్రం సమీక్షించే అధికారం ఉంటుందని రాజ్యాంగ ధర్మాసనం చెప్పటం రాష్ట్రాలకు కొంత వరకూ ఉపశమనం. రాష్ట్రపతికిచ్చిన ప్రత్యుత్తరంలో 'హేతుబద్ధమైన వ్యవధి' అనడం తప్ప, దాన్ని ఎలా నిర్ధారించాలన్నది చెప్పలేదు. అదే జరిగుంటే గవర్నర్ల పెత్తనానికి కాస్తయినా అడ్డుకట్ట పడేది. రాజ్యాంగ ధర్మాసనం ఈ విషయంలో మౌనంగా ఉండి పోవటం వల్ల ఎప్పటిలాగే బిల్లు ఆగిపోయినప్పుడల్లా న్యాయస్థానాలను ఆశ్రయించక తప్పదు. రాజ్యాంగ అధికరణం 200 ప్రకారం తన ఆమోదం కోసం వచ్చిన బిల్లుపై గవర్నర్ ముందు మూడు ప్రత్యామ్నాయాలుంటాయి. ఆమోదించటం, రాష్ట్రపతి పరిశీలనకు పంపటం, వెనక్కి తిప్పిపంపటం. ఏ ప్రత్యామ్నాయాన్ని ఎంపిక చేసుకోవాలన్నది గవర్నర్‌కుండే విచక్షణాధికారం. కానీ ఇదంతా సవ్యంగా సాగకపోవటమే సమస్య. గవర్నర్ల నియామకాలు రాజకీయపరమైనవి అయినప్పుడు వారి నిర్ణయాలపైనా ఆ ప్రభావం పడుతుంది. చట్టం చేయటమే ఇందుకు పరిష్కారమని రాజ్యాంగ ధర్మాసనం అన్నది.

# బిహార్ ఎస్ఐఆర్ వివాదం.. విపక్ష ఆరోపణల్లో వాస్తవాలు ఉన్నాయా?



బిహార్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా భారత ఎన్నికల సంఘం నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్.) దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండి కూటమి పార్టీలు దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కొన్ని రాష్ట్రాలైతే ముఖ్యంగా ఎన్డీయేతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాష్ట్రాలలో ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ తీర్మానాలు కూడా చేయడం గమనార్హం.

చట్టం ఉంటేనే.. ఎమ్మెల్యే సీట్లు కేటాయిస్తారా? మహిళల హక్కులపై సుప్రీంకోర్టు జోక్యం

ఎన్నికల కమిషన్ కేంద్రంలోని బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని, విపక్షాలకు చెందిన వారి ఓట్లను తొలగి స్తుందని పెద్ద ఎత్తున ఆందోళనలు చేయడమే కాకుండా కాంగ్రెస్ అగ్రనేత ఓట్ చోరీ పేరుతో బిహార్‌లో భారీ యాత్ర కూడా నిర్వహించింది. ఈ నేపథ్యంలో విపక్షాలు తమ ఓటమికి అసలు కారణాలు విశ్లేషించుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకుంటూ ప్రధాన ప్రతిపక్షంగా పోరాడుతూ ప్రజలకు చేరువైతే వచ్చే ఎన్నికల్లో అయినా విజయాన్ని సాధించే అవకాశం ఉంటుందనడంలో సందేహం లేదు.

ఎముక మజ్జ మార్పిడి సేవలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎప్పుడు?

ఎస్.ఐ.ఆర్ అంటే భూతమైపోయిందా?

అయితే విపక్షాలు చేస్తున్న ఆరోపణలు నిజమేనా? అందుకే ఎన్డీయే పక్షాలు భారీ విజయాన్ని నమోదు చేశాయా అనే సందేహాలు రేకెత్తుతున్నాయి. ఎన్నికల ఫలితాలు, అధికార, విపక్షాలకు వచ్చిన, ఎన్నికల సంఘం ప్రకటించిన ఓట్ల సంఖ్యను పరిశీలిస్తే నిజానిజాలు తెలుస్తాయనడంలో సందేహం లేదు. వాస్తవానికి ప్రతి ఎన్నికలకు ముందు ఎన్నికల సంఘం ఓటర్ జాబితా సవరణ, కొత్త ఓటర్లను చేర్చడం, లేని వారిని తొలగించడం మామూలుగా నిర్వహించే ప్రక్రియే. అయితే బిహార్‌లో ప్రత్యేక పరిస్థితులు, విదేశీ అక్రమ చొరబాటుదారుల దృష్ట్యా ఎస్.ఐ.ఆర్. నిర్వహించినట్లు ఈసీ ప్రకటించింది. భారతీయులు కాని వారు, అనర్హులు ఓటేయడానికి ఎట్టి పరిస్థితుల్లో కూడా అనుమతించబోమని, అలాగే డూప్లికేట్ ఓట్లు, వలస వెళ్లిన వారి ఓట్లు తొలగించడం మామూలేనని ఈసీ ప్రకటించింది.

విద్యార్థుల నడ్డి విరుస్తున్న ప్రభుత్వ అర్హత పరీక్షల ఫీజులు..

అన్ని పార్టీలకూ భారీగా ఓట్ల పెంపు..

ఇక విపక్షాల ఆరోపణల్లో నిజమెంత అనే విషయాన్ని పరిశీలిస్తే ఆర్జేడీకి 2020 ఎన్నికల్లో 97,38,855 ఓట్లు పోలవగా ఈసారి 1,15,46,055 ఓట్లు వచ్చాయి. అలాగే కాంగ్రెస్ పార్టీకి 2020 ఎన్నికల్లో 39,95,319 ఓట్లు రాగా, ఈసారి ఎన్నికల్లో ఈ సంఖ్య మరింత పెరిగి 43,74,579 ఓట్లు వచ్చాయి. అంటే ఆర్జేడీకి గతంలో కంటే 18,07,200 ఓట్లు అధికంగా రాగా, కాంగ్రెస్ పార్టీకి 3,79,260 ఓట్లు అధికంగా పోలవడం గమనార్హం. ఒకవేళ విపక్షాలు ఆరోపించినట్లుగా ఎస్.ఐ.ఆర్. ద్వారా ఎన్నికల సంఘం కేంద్రంలోని బీజేపీకి అనుకూలంగా వ్యవహరించినట్లయితే ప్రధాన విపక్ష కూటమి పార్టీలకు ఓట్లు భారీగా తగ్గిపోవాలి కదా అని బీజేపీ అనుకూల వర్గాలు వాదిస్తున్నాయి. అనర్హులైన వారి ఓట్లతో విపక్షాలు గెలువాలనుకోవడం శోచనీయమని వారు విమర్శిస్తున్నారు. అక్రమంగా దేశంలోకి చొర బడడమే నేరమైతే ఎన్నికల ప్రక్రియను అక్రమ ఓటింగుతో ప్రభావితం చేసే అవకాశం కల్పించాలని విపక్షాలు ఆశించడం దారుణమని వారు దుయ్యబడుతున్నారు.

అసమానతల అగాధంలో భారత విద్యా వ్యవస్థ

ప్రజా తీర్పును పరిహసించడమే!

అలాగే 2020 ఎన్నికల్లో బీజేపీకి 82,02,067 ఓట్లు రాగా, ఈసారి ఎన్నికల్లో 1,00,81,143 ఓట్లు వచ్చాయి. అంటే బీజేపీకి కూడా 18,79,076 ఓట్లు గతంలో కంటే ఎక్కువగా వచ్చాయి. ఎన్డీయే భాగస్వామ్య పక్షమైన జేడీయూకి 2020 ఎన్నికల్లో 64,85,179 ఓట్లు రాగా, ఈసారి ఎన్నికల్లో 96,67,118 ఓట్లు పడ్డాయి. అంటే 31,81,939 ఓట్లు అధికంగా పోలయ్యాయి. వాస్తవాలు ఇలా ఉండగా ఇప్పటికీ కాంగ్రెస్, ఇండియా కూటమి పార్టీలు ఎస్.ఐ.ఆర్. నిర్వహించి ఈసీ తమకు రావాల్సిన ఓట్లను తొలగించడంతోనే బీజేపీ, ఎన్డీఏ పార్టీలు భారీ విజయాన్ని సాధించాయని విమర్శించడం ప్రజా తీర్పును పరిహసించడం కాక మరేమిటి? వాస్తవానికి ఎన్డీఏ పక్షాలలో ఉన్న ఐక్యత విపక్షాలలో లేకపోవడం ఒక కారణం కాగా తమ మిత్రపక్షాలకు ఓటు బదిలీ జరగకపోవడం మరో కారణంగా చెప్పవచ్చు.

ఓటమి, గెలుపు మధ్య చిన్న గీత

అంతేకాకుండా పొత్తు కుదరకపోవడంతో 11 స్థానాల్లో మిత్ర పక్షాలే స్నేహపూర్వక పోటీ అంటూ పోరాడటం, ఇచ్చిన హామీలు ప్రజలు నమ్మకపోవడంతో పాటు ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వి యాదవ్‌ను ప్రకటించడం కూడా రాహుల్ గాంధీతో పాటు ఇండియా కూటమి మిత్రపక్షాలకు నచ్చలేదు. ఉమ్మడి మేనిఫెస్టో ప్రకటన కార్యక్రమానికి రాహుల్ గాంధీ హాజరు కాకపోవడం కూడా ఆ కూటమిలో ఉన్న విభేదాలను బయట పెట్టినట్లయింది. అంతేకాకుండా ఆర్జేడీ అరాచక పాలనను నితీశ్ కుమార్ పది హేనేళ్ల పాలనతో ప్రజలు పోల్చుకోవడం కూడా విపక్షాల ఘోర వైఫల్యానికి కారణంగా పేర్కొనవచ్చు.

### ప్రతిపక్షం ప్రజలకు చేరువైతేనే..

ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీతో పాటు ఎన్డీయే పక్షాల నాయకులు, ఒకవేళ ఈసారి ఎన్డీయేకు ఓటేయకపోతే జంగిల్ రాజ్ మళ్లీ వస్తుందని, ప్రజలు అభివృద్ధికి దూరమవుతారని చేసిన విమర్శలను సమర్థంగా తిప్పికొట్టడంలో ఇండియా కూటమి పార్టీలు ఘోరంగా విఫలమయ్యాయి. ఇండియా కుటమిలోని లోపాలు, నితీశ్ కుమార్ ప్రభుత్వం మహిళల ఖాతాల్లో జమ చేసిన రూ. 10 వేల ఆర్థిక సహాయం కూడా ఆ పార్టీల విజయానికి బాటలు వేసింది. అంతేకాకుండా హర్ ఘర్ జల్ యోజన, ఉజ్వల గ్యాస్ యోజన, పీ.ఎం. ఆవాస్ యోజనతో పాటు ప్రధానమంత్రి మోడీపై ఉన్న విశ్వాసం కూడా ఎన్డీఏ పక్షాల విజయానికి కలిసి వచ్చిందని చెప్పవచ్చు. ఏది ఏమైనా విపక్షాలు తమ ఓటమికి అసలు కారణాలు విశ్లేషించుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకుంటూ ప్రధాన ప్రతిపక్షంగా పోరాడుతూ ప్రజలకు చేరువైతే వచ్చే ఎన్నికల్లో అయినా విజయాన్ని సాధించే అవకాశం ఉంటుందనడంలో సందేహం లేదు.

# ఎన్నాళ్లీ ప్రతీకార రాజకీయాలు?



రాష్ట్రంలో గత రెండేండ్లుగా ప్రతిపక్షాన్ని కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు టార్గెట్ చేస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీని లక్ష్యంగా చేసుకొని వ్యూహాత్మక కుట్రలు అమలు చేస్తూనే ఉన్నాయి. కేసీఆర్, కేటీఆర్ లక్ష్యంగా రాజకీయాలు చేయడంలో రేవంత్-బీజేపీ రహస్య బంధం బయటపడుతూనే ఉన్నది. బీఆర్ఎస్‌ను రాజకీయంగా బలహీనపర్చి, ఆ రాజకీయ స్పేస్‌ను అక్రమించుకోవాలని బీజేపీ ప్రయత్నాలు చేస్తుంటే, కేసీఆర్ కుటుంబంపై రాజకీయ కక్షతో ప్రధాని మోదీ ఆదేశాలను సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నారు. తెలంగాణలో కేటీఆర్ టార్గెట్‌గా బడే భాయ్, చోటే భాయ్ రాజకీయాలు చేస్తున్నారు. దర్యాప్తు సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని బీఆర్ఎస్ నేతలపై రాజకీయ ప్రేరేపిత కేసులు పెడుతున్నారు. పొలిటికల్ వెండెట్టాతో వేధింపులకు గురిచేస్తున్నారు. సహజంగా దేశంలో కాంగ్రెస్, బీజేపీలు రాజకీయంగా బద్ధ శత్రువులు, సైద్ధాంతిక విరోధులు. కానీ, తెలంగాణలో మాత్రం వారిది పేగుబంధం. చీకటి ఒప్పందాలతో రహస్యంగా పనిచేసే బహిరంగ మిత్రులు వారు. దేశంలోని ప్రాంతీయ పార్టీలంటే జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలకు గిట్టదు. ప్రాంతీయ పార్టీలను, యువ నాయకత్వాన్ని రాజకీయంగా నిర్మూలించడం, ప్రాంతీయ పార్టీలను బలహీనపరచడమే జాతీయ పార్టీల ఎజెండా. ఇప్పటికే ఉత్తరాదిలోని ప్రాంతీయ పార్టీలను కాంగ్రెస్, బీజేపీలు నిర్వీర్యం చేశాయి. నిన్నటికి నిన్న బీహార్‌లో ఆర్జేడీని కాంగ్రెస్, బీజేపీలు కలిసి మట్టికరిపించాయి. అంతకుముందు యూపీలో సమాజ్‌వాదీ పార్టీని, కర్ణాటకలో జేడీఎస్‌ను, ఢిల్లీలో ఆప్‌ను, మహారాష్ట్రలో ఎన్సీపీ, శివసేనలను ఇంకా అనేక ప్రాంతీయ పార్టీలను పూర్తిగా బలహీనపర్చాయి. వాస్తవానికి దేశంలో యువ నాయకత్వం ఎదుగుదలను నిరోధించడమే మోదీ-బీజేపీల ఎజెండా. అందుకే అఖిలేష్ యాదవ్, తేజస్వీ యాదవ్, కేటీఆర్, ఉదయనిధి స్టాలిన్ వంటి యువ నేతలను బీజేపీ టార్గెట్ చేసింది. ఉత్తరాదిలో అనుసరించిన వ్యూహాన్నే తెలంగాణలోనూ బీజేపీ-కాంగ్రెస్ పార్టీలు అనుసరిస్తున్నాయి. అందులో భాగంగానే తెలంగాణలో మోదీ ఎజెండాను రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నారు. తెలంగాణలో బీఆర్ఎస్‌ను టార్గెట్ చేస్తూ బడే భాయ్, చోటే భాయ్ ఉమ్మడిగా ఎత్తులు వేస్తున్నారు. కేసీఆర్ కుటుంబాన్ని ఇబ్బందులు పెట్టేందుకు జాతీయ స్థాయిలో బద్ధ విరోధులైన వారు సైతం ఆప్తమిత్రులుగా వ్యవహరిస్తున్నారు. అందుకే మోదీ, రేవంత్‌రెడ్డి వేర్వేరు గొంతుకల నుంచి ఒకే స్వరం వినిపిస్తున్నారు. జాతీయ పార్టీల వైఫల్యాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎప్పటికప్పుడు ఎండగడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థ పాలనను విమర్శిస్తూ ఆయన నిత్యం ప్రజాక్షేత్రంలో తిరుగుతున్నారు. బీజేపీ మత రాజకీయాలను, కాంగ్రెస్ విధ్వంసక పాలనను కడిగిపారేస్తున్నారు. దీంతో తెలంగాణలో రేవంత్‌రెడ్డికి, బీజేపీకి కేటీఆర్ టార్గెట్ అయ్యారు. బడే భాయ్, చోటే భాయ్‌లకు కేటీఆర్ ఉమ్మడి శత్రువుగా మారారు. తెలంగాణలో బీఆర్ఎస్ తిరుగులేని రాజకీయ పార్టీగా ఎదగడం, ఆ పార్టీకి ఉద్యమ నేపథ్యం ఉండటంబీ యువ నాయకుడిగా, విజనరీగా, పరిపాలనాదక్షుడిగా కేటీఆర్‌కు దేశవిదేశాల్లో మంచి పేరుండటం, ఆయనలో నాయకత్వ లక్షణాలు ఉండటంతో ఎప్పటికైనా కాంగ్రెస్, బీజేపీలకు ప్రమాదకరంగా మారుతారన్న భయంతోనే కేటీఆర్‌ను వారు టార్గెట్ చేశారు. బీఆర్ఎస్ పార్టీని లక్ష్యంగా చేసుకున్నారు. దక్షిణాదిలో పవన్ కల్యాణ్, లోకేష్ వంటి యువ నేతలను బీజేపీ ప్రోత్సహిస్తున్నా, వారు కేటీఆర్ ఇమేజ్‌ను, చరిష్మాను అందుకోవడం లేదు. అందుకే నేరుగా కేటీఆర్‌ను టార్గెట్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ, రేవంత్‌రెడ్డి ఆ పార్టీ ముఖ్యమంత్రి అయినప్పటికీ బీజేపీ ఎజెండానే ఆయన అమలు చేస్తున్నారు. అందులో భాగంగానే కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. గత ప్రభుత్వంలో అధికారుల పొరపాట్లను కేటీఆర్‌కు, కేసీఆర్‌కు అంటగడుతూ రేవంత్‌రెడ్డి, బీజేపీలు వెండెట్టా రాజకీయాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఫార్ములా ఈ- రేస్‌ను పదే పదే తెరపైకి తెస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ పేరుతో కేసీఆర్‌ను వేధింపులకు గురిచేస్తున్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను ఎప్పటికప్పుడు యాక్టివ్‌గా ఉంచుతూ, ప్రజల్లో సీరియస్‌గా తిరుగుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై కేటీఆర్ నిరంతరం పోరాటం చేస్తున్నారు. దాంతో ఢిల్లీలోని బీజేపీ సర్కార్ ఆదేశాల మేరకు తెలంగాణలో కేసీఆర్, కేటీఆర్‌ల వ్యక్తిత్వ హననానికి రేవంత్‌రెడ్డి పాల్పడుతున్నారు. ఒకవైపు అక్రమ కేసులతో కేటీఆర్‌ను, కేసీఆర్‌లను వ్యక్తిగతంగా, కుటుంబపరంగా ఇబ్బందులకు గురిచేస్తూనే, రాజకీయంగా వారు యాక్టివ్‌గా లేకుండా ఒక క్రమపద్ధతిలో కుట్రలు చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేస్తున్న కేటీఆర్ దూకుడుకు అడ్డుకట్ట వేసేందుకు దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతున్నారు. అందుకే పార్టీని, క్యాడర్‌ను రాజకీయంగా డీమోరలైజ్ చేసేందుకు ప్రతీ సందర్భంలోనూ అక్రమ కేసులను తెరపైకి తెస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కూడా కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు ఇదే విధంగా చేశాయి. పార్లమెంట్ ఎన్నికల సమయంలోనూ ఇలాగే అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నించాయి. రేవంత్, మోదీ ఏకమై కేసీఆర్, కేటీఆర్‌లపై అక్రమ కేసులు పెట్టించారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయంగా బీఆర్ఎస్‌ను ఎదుర్కొనే దమ్ములేక కేసులు, విచారణలు అంటూ కుతంత్రం పన్నారు. మరీ ముఖ్యంగా కాళేశ్వరం పేరిట కేసీఆర్‌ను, ఫార్ములా ఈ-కార్ రేస్ పేరుతో కేటీఆర్‌ను టార్గెట్ చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌పై, కేసీఆర్ కుటుంబంపై తప్పుడు ప్రచారం చేశారు. ఇప్పుడు కూడా తమ వైఫల్యాలను ఎండగడుతూ ప్రభుత్వాన్ని ఇరుకునపెడుతున్న కేటీఆర్‌ను మానసికంగా ఇబ్బంది పెట్టడానికి లీక్ వార్తలతో తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు. బీఆర్ఎస్ బలపడుతుందని

# పి సి ఐ మెంబర్గా నామినేషన్ వేసిన కోటిపాటి రాధాకృష్ణ



కడప **కదిలించే వార్త/ నవంబర్ 21 :** పీసీఐ మెంబర్గా నామినేషన్ ను ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ ఏపీ స్టేట్ మీడియా సెక్రటరీ కోటిపాటి రాధాకృష్ణ వేయడం జరిగిందన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కడప టౌన్ ఫార్మా ప్లస్ ప్రొప్రైటర్ అండ్ ఫార్మసిస్ట్, ఫార్మసీ సంక్షేమ సంఘం స్టేట్ మీడియా కోఆర్డినేటర్, ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ స్టేట్ మీడియా సెక్రటరీ రాధాకృష్ణ అను నేను ఫార్మసీ కౌన్సిల్ మెంబెర్ గా పోటీ చేయుచున్నాను. ఎలక్షన్స్ కోసం గత 15 సంవత్సరాలనుండి ఫార్మసీ కౌన్సిల్ ఏర్పాటు కోసం ఫార్మసీ సంక్షేమ సంఘం, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు, కలెక్టర్స్ కు, ఫార్మసీ డైరెక్టర్ జనరల్ కు లెటర్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఎలక్షన్లలో కడప జిల్లా నుండి పోటీచేయబోతునన్నారు. ఫార్మసీ వ్యవస్థకోసం కష్టపడతానని మాట ఇస్తునన్నారు. రాష్ట్ర యూనియన్లు ఐ పి ఏ, పిఏఏపి, ఏ పి పి ఎస్ ఎస్, వివిధ యూనియన్లు కలసి ఎలక్షన్ కు ముందు వెళ్లడం, అలాగే ఈ విషయాల గురించి నారా లోకేష్ ను కలిసి ప్రతి ఫార్మసిస్ట్ కు సబ్సిడీ తో కూడిన రుణాలివ్వాలని కోరానన్నారు. ఫార్మసీ యాక్ట్ 1948 లో వున్న సెక్షన్స్ అమలు పరచాలని, దాదాపు 20 సంవత్సరాల నుండి కాంటాక్ట్ ఫార్మసీ ఉద్యోగులను పెర్మనెంట్ చేయాలని, ఫార్మ్డి వారిని క్లినికల్ ఫార్మసిస్ట్ గా గుర్తించిన ప్రభుత్వం త్వరలో పీహెచ్సి, సిహెచ్సి లలో ఉద్యోగాలు కల్పించాలని, పెండింగులో వున్న 11000 వేల రెన్యూవల్ ను పూర్తి చేయాలని, ఫార్మసీ ఇండస్ట్రీ లలో ఫార్మసిస్ట్ లను డెబై పెర్సెంటేజ్ తీసుకోవాలని,ఫార్మసీ ఇన్స్పెక్టర్ నియామకం జరపాలని, ఉద్యోగము, భద్రత మా లక్ష్యమని, ఇలా ఫార్మసిస్ట్ ప్రోబ్లమ్స్ పొందుపరచామని తెలియజేస్తూ, ఫార్మసిస్ట్ లారా వ్యవస్థ కోసం, ఫార్మసిస్ట్ కోసం ఎనలేని సేవ అందిస్తానని, ప్రతి ఒక్కరికి వెన్నంటే ఉంటానని హామీస్తున్నానన్నారు.ఓటు చాలా గొప్పది విలువైనది, నాలాంటి వారిని గెలిపిస్తే ప్రతి విషయం లో మీకు వెన్నంటి పని చేస్తానని హామీయిస్తున్న.

# విద్యార్థులను చదువుతోపాటు
# క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలి

## నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి



కడప **కదిలించే వార్త/ నవంబర్ 21 :** తమ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్న నారాయణ విద్యా సంస్థల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని కడప నగర పాలక సంస్థ కమిషనర్ మనోజ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కడప నగరంలో నారాయణ విద్యా సంస్థల జోనల్ స్పోర్ట్స్ మీట్ వేడుకల్లో కమిషనర్ మనోజ్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తాను కూడా నారాయణ విద్యా సంస్థల విద్యార్థియేనని తెలిపారు. ఆ విద్యాసంస్థల స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభించడం గర్వకారణంగా భావించడం జరుగుతోందన్నారు. విద్యాపరంగా రోల్ మోడల్‌గా నిలుస్తున్న నారాయణ విద్యా సంస్థల యాజమాన్యం క్రీడల్లో రాణించేలా ఇలాంటి స్పోర్ట్స్‌మీట్‌లను ఏర్పాటు చేసి ప్రోత్సహించడం మరింత సంతోషదాయకమన్నారు. భవిష్యత్తులో కూడా పాఠశాల యాజమాన్యం ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఆయన సూచించారు. అనంతరం ఏజీఎం శ్రీనివాసులు మాట్లాడుతూ తమ చైర్మన్ రమాదేవి, జీఎం విజయభాస్కర్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ క్రీడాపోటీల్లో 500 మంది విద్యార్థులు వివిధ క్రీడాంశాల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుతున్నారన్నారు. విజేతలకు బహుమతులతోపాటు మెడల్స్‌ను అందించి ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఏఓలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అబద్ధాలతో ప్రజలను ఎక్కువకాలం నమ్మించలేరు

## వైఎస్ఆర్సిపి యూత్ నగర అధ్యక్షులు గుంటి నాగేంద్ర




కడప **కదిలించే వార్త/ నవంబర్ 21 :**వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ సీఎం జగన్మో హన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాల పేర్లను మార్చి చంద్రబాబు అవే పథకాలు పెట్టి అబద్దాలతో ప్రజలను ఎక్కువ కాలం నమ్మించలేరని వైఎస్ఆర్సిపి యూత్ నగర అధ్యక్షులు గుంటి నాగేంద్ర, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్ వింగ్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగార్జున్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఈ సందర్భంగా కడప నగరంలోని వైఎస్ఆర్ జిల్లా పార్టీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ కడప పర్యటనపై ఆయన తీవ్రమైన ఆరోపణలు చేశారు రాయలసీమను రతనాల సిమ చేశానని చంద్రబాబు నాయుడు చెప్పడం అబద్ధం కాదా అనంతపురంలో ఉన్న ఏఎంసి కాలేజ్ ని మంగళగిరి తీసుకోలేదా కడప కర్నూలు కంపెనీలను అమరావతి తీసుకో లేదా.. రాయలసీమలో ఎక్కడ బోర్లు వేసినా 30 అడుగుల నీరు దొరుకుతుందా అది సాధ్యమేనా ఈ అబద్ధాలు కాదా జగన్మోహన్ రెడ్డి తెచ్చిన కంపెనీలలో ప్రపంచంలోనే గొప్పదైన కర్నూల్ లోని సోలార్ విండ్ హైడ్రో పవర్ ఎనర్జీ కంపెనీని నేనే తెచ్చానని అబద్ధాలు చెప్పడం నీకు తగునా ఎవరో చేసిన అభివృద్ధిని నేను చేసిను అని సెల్ఫ్ డబ్బా కొట్టుకుంటావు ఇన్ని సంవత్సరాలలో నువ్వు చేసిన ఒక అభివృద్ధి అయినా చూపించగలవా రైతులకు ఉచిత కరెంటు ఇచ్చింది వైయస్సార్ రైతులకు తక్కువ వడ్డీతో సబ్సిడీ రుణాలు ఇచ్చింది ఒక జగన్మోహన్ రెడ్డి రైతులకు కావాల్సిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను రైతు భరోసా కేంద్రంలోని ఏర్పాటు చేసింది వైసీపీ నే, ముంత తుఫాను బాధితులకు ఎలాంటి పరిహారం ఇచ్చావో రైతులందరూ గమనిస్తున్నారని ఇత్తనాలు ఎరువులు ఏల అందించావో రైతులు తెలుసు అని, 17 మెడికల్ కాలేజీ లను ఎయిర్పోర్టులు, సి పోర్టులను ఇవన్నీ మూడు సంవత్సరాల్లోనే చేశాం కరోనా కాలంలో దేశంలోనే ప్రజలను ఆదుకోవడంలో ఒక జగన్మోహన్ రెడ్డి సాధ్యమైందని కేంద్రమే చెప్పింది కాబట్టి అబద్దాలను ఆపే ప్రజలకు మేలు చేయాలని ప్రాజెక్టును పూర్తి చేయాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను త్వరగా నెరవేర్చాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో నాగేంద్ర ,ఫయాజ్, రాహుల్ రెడ్డి, సతీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రక్షణ లేదు

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మాతంగి సుబ్బరాయుడు



కడప **కదిలించే వార్త/ నవంబర్ 21 :** జయవాడ నగరం నడిబొడ్డులో 125 అడుగుల విగ్రహం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 420 కోట్లతో ఖర్చుపెట్టి స్వరాజ్ మైదానంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని భారీగా నెలకొల్పడం జరిగింది. ఈరోజు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు కనీసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం లోపల శుభ్రం చేయకుండా అక్కడ విగ్రహం దగ్గర శిలాఫలాలు ధ్వంసం చేయడం ఈ కూటమి ప్రభుత్వం నాయకులకు సిగ్గులేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎసి సెల్ రాష్ట్ర కార్యదర్శి మాతంగి సుబ్బరాయుడు మండిపడ్డారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి 18 నెలల కాలంలో దళితుల మీద అరాచకాలు,దౌర్జన్యాలు విపరీతంగా పెరిగిపోయినాయి. కారంచేడు, చుండూరు తరహాలో మొన్న ప్రకాశం జిల్లా బండ్లమూడి గ్రామం చీమకుర్తిలో దళితుల మీద కట్టెలతో రాళ్లతో తరిమి తరిమి కొట్టడం సాక్షాత్తు పోలీసుల సమక్షంలోనే దాడులు చేయడం చాలా దారుణం అన్నారు. గతంలో గుంటూరు జిల్లాలోనే తెనాలిలో నడిరోడ్డు మీద దళితుల ను కొట్టడం చాలా దుర్మార్గమన్నారు. కూటమి ప్రభుత్వంలో దళితులపై ఇలాగే దాడులు జరుగుతూ ఉంటే దళితులు బుద్ధి చెప్పే విధంగా గుణపాఠం జరుగుతుందన్నారు.

# ఆర్.సి.యం ఉమ్మడి కడప జిల్లాలోని ఎయిడెడ్ పోస్టులకు
# సంబంధించిన నోటిఫికేషన్ను వెంటనే రద్దు చేయాలని..

## విద్యార్థి, యువజన, ప్రజాసంఘాలు నాయకులు



కడప **కదిలించే వార్త/ నవంబర్ 21 :** ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా దాదాపు 9 మండలాలలో ఆర్ సి ఎం ఎయిడెడ్ ప్రభుత్వ పాఠశాల ల నందు 2024 సంవత్సరం ఒక నోటిఫికేషన్ ప్రత్యేకంగా ఆర్సియం బిషప్ హౌస్ కు సంబంధించి పాఠశాలల డిసిఎం గా కొనసాగే వ్యక్తి ద్వారా ఒక జీవోను తీసుకొని వచ్చి దాదాపు 24 పోస్టులను కేటాయించి ఉపాధ్యాయులను భర్తీ చేయడం జరిగింది ఆ భర్తీ చేసే విధానంలో కొంతమంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు లోకల్ కాకుండా నాన్ లోకల్ అయినా వారికి లోకల్ కడప జిల్లా పోస్టును ఎటువంటి రోస్టర్ పాటించకుండా కేటాయించడం జరిగింది. ఈ ఎయిడెడ్ పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర కన్వీనర్ కత్తి ఓబులేసు, నీ పేరెంట్స్ అసోసియేషన్ రాయలసీమ ఇంచార్జ్ భాస్కర్, దళిత నాయకుడు బాబు లు జిల్లా అధికారుల ను రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఆర్ సి ఎం ఉమ్మడి కడప జిల్లాలోని ఎయిడెడ్ పోస్టులకు చాలామంది రిక్రూట్మెంట్ ముందు ఎటువంటి టెట్ పాస్ కాకుండా ఉపాధ్యాయ అర్హత లేకున్నా వారికి ఆర్.సి.యం విద్యాసంస్థలలోని ప్రభుత్వ ఎయిడెడ్ పోస్టులను కేటాయించిన ఘటన కడప జిల్లాలో జరిగింది అలాగే బీసీసీ క్రింద ఉపాధ్యాయ పోస్టులు ఉంటే బిసి ఏ కి సంబంధించిన వారిని బీసీసీ కింద చేర్చిన సంఘటనలు కాలపరిమితి తీరిపోయిన నోటిఫికేషన్తో భర్తీ చేసిన సంఘటనలు అక్రమాలకు పాల్పడిన ఘటనలు ఆర్.సి.యం పోస్టుల వ్యవహారంలో జరిగి ఉన్నాయి అలాగే కలస్పాడు మండల ఏరియాలో ఒక ఆర్డర్ ఉత్తరువు పొందిన ఉపాధ్యాయుడు తప్పుడు కులధృవీకరణ సర్టిఫికెట్ ఇచ్చి ఉద్యోగం సంపాదించిన ఘటనపై కడప డిప్యూటీ డిఇఓ ఒక ఎంక్వయిరీ జరిపి ఆయనపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఘటనలు ఉన్నాయి విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మేము జిల్లా విద్యాశాఖ అధికారులకు ప్రాంతీయ సంయుక్త పాఠశాలల విద్యాశాఖ అధికారికి జిల్లా కలెక్టర్కి జిల్లా జాయింట్ కలెక్టర్ కి జిల్లా ఆర్థిక శాఖ డి.టి.ఓ కి అనేక ఫిర్యాదులు చేసి ఉంటే ఆ ఫిర్యాదుల పరిశీలనలో అనేక అవకతవకలు ఈ నోటిఫికేషన్ ద్వారా జరిగాయని జిల్లా పరిపాలన అధికారులు జిల్లా విద్యాశాఖ అధికారులు ఒక ఎంక్వయిరీ ద్వారా సంఘాలు చేసిన ఫిర్యాదులు వాస్తవాలే అని తేల్చడం జరిగింది. దీనిపైన ఈ పోస్టుల వ్యవహారం పైన ఆర్జెడి శ్యాముల్ ఒక ప్రత్యేక కమిటీ వేసి విచారణ జరుగుతుండగా మరొకసారి అదే నోటిఫికేషన్ తో ఒక వ్యక్తి తప్పు వల్ల ఖాళీ అయిన పోస్టును మరొకరికి కేటాయిస్తామని ఒక ఫైలు రెడీ చేయడం జరుగుతోంది మేము దీనిని వ్యతిరేకిస్తా ఉన్నాం పూర్తిస్థాయిలో నిజనిర్ధారణ తేలే వరకు ఆర్.సి.యం పోస్టులను ఎటువంటి పద్ధతిలో రిక్రూట్మెంట్ జరపకూడదని ఆ విధానానికి వంత పాడుతున్న ఆర్జెడి, డీఈవో పై విచారణ జరపాలని ఈ వ్యవహారంపై రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కోన శశిధర్ దృష్టికి డైరెక్టర్ విజయరామరాజు దృష్టికి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్తామని ఈ నోటిఫికేషన్ ను తక్షణమే రద్దు చేయాలని టెట్, రోస్టర్ విధానంపై రోస్టర్ విధానంపై కుల ధ్రువీకరణ తప్పుడుకుల ధ్రువీకరణ పత్రాలు పొందిన విధానంపై విజిలెన్స్ ద్వారా ఎంక్వయిరీ జరిపి మరొక కొత్త నోటిఫికేషన్ ద్వారా ప్రతి ఉపాధ్యాయ పోస్టును భర్తీ చేయాలని పేర్కొన్నారు. ఈ విషయంపై చలో విజయవాడ లో నీ కమిషనర్ ని కలుస్తామని తెలియజేశారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి..

**జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు, అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులివ్వాలి..**

**వరంగల్ తూర్పు గో నియోజకవర్గంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూం లు ఇవ్వాలి..**

**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. దయాసాగర్..**



ఆత్మకూర్ /**కదిలించే వార్త/ నవంబర్ 21 :** రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణికి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వడం ద్వారా సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి. జర్నలిస్టుల అక్రిడిటేషన్ల గడువుపొడగించడంతో గత ఏడాదిన్నర కాలంగా స్టిక్కర్లతో నడుస్తున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 25 వేల మందికి అక్రిడిటేషన్ కార్డులున్నాయని, పర్మినెంట్ కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ కార్యాలయాలు, అధికారిక కార్యక్రమాల్లో విధుల నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి కొత్త కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దాదాపు 40 వేల హెల్కార్డులు ఉన్నాయని, వీటిని కార్పొరేట్, ప్రయివేటు ఆసుపత్రులు గౌరవించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో కేవలం నిమ్స్ ఆస్పత్రిలో మాత్రమే పాక్షికంగా పనిచేస్తున్నాయని చెప్పారు. ఇతర ఏ ఆసుపత్రులలోనూ వీటితో చికిత్సను అందించడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సర్కారు కొత్త విధానం తేచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నదని, అదే విధానాన్ని జర్నలిస్టులకూ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. కంట్రిబ్యూషన్ మాత్రం ప్రభుత్వమే భరించాలని సూచించారు. జర్నలిస్టుల పై ఇటీవల దాడులు పెరిగాయని, వాటి నిరోధానికి వెంటనే రాష్ట్ర, జిల్లా స్థాయిలో పోలీస్, న్యాయ, రెవెన్యూ, సమాచార, జీఏడీ శాఖలతో కలిపి హైపవర్ కమిటీలను నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే సర్కారు జీవో ఇచ్చినప్పటికి అమల్లోకి రాలేదని, కార్మిక శాఖ పరిధిలో ఉన్న త్రైపాక్షిక కమిటీలను ప్రకటించి, సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా కలం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. వరంగల్ నగరంలోని దేశాయిపేటలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన జర్నలిస్టులకు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రిటైర్డ్ జర్నలిస్టులకు పింఛన్లు, మహిళా జర్నలిస్టులకు రాత్రి పూట రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. ఇండ్లస్థలాల సమస్య ఏండ్ల తరబడి పెండింగ్లో ఉంటున్నదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ లోని వేయి మంది జర్నలిస్టులకు ఇండ్లస్థలాలను కేటాయించిందన్నారు. అందుకు ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి జర్నలిస్టుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కానీ సుప్రీంకోర్టు తీర్పుతో సమస్య మళ్ళీ మొదటికొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం కొత్త విధానం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ తో పాటు మున్సిపల్ కార్పొరేషన్లు, జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నివాస సౌకర్యం లేక అనేక ఇబ్బందులు, కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీడబ్ల్యూజేఎఫ్ దీర్ఘకాలికంగా పనిచేస్తున్నదన్నారు. పాత్రికేయుల అభివృద్ధి, సంక్షేమమే ఏజెండాగా కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. జీవో నెంబర్ 239 ద్వారా ప్రభుత్వ గుర్తింపు పొందిందని, వేలాది జర్నలిస్టులు తమ సంఘంలో సభ్యత్వం కలిగి ఉన్నారని స్పష్టం చేశారు. కార్యక్రమం లో టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పొడేటి అశోక్, కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు అనంతుల రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, జిల్లా కోశాధికారి గాయపు రాజు రెడ్డి, జిల్లా నాయకులు కొమ్ము రాజు, విజయ్ భాస్కర్ రెడ్డి, సధిరం కుమార్, కుంటమల్ల అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా: గీతా కార్మికుల సమస్యలపై
# తెలంగాణ గౌడ సంఘం మెమోరాండం



ఆత్మకూర్ **కదిలించే వార్త/ నవంబర్ 21 :** పల్లె లక్ష్మణ్ గౌడ్ నాయకత్వంలోని తెలంగాణ గౌడ సంఘం వరంగల్ జిల్లా ప్రతినిధి బృందం శుక్రవారం జిల్లా ఆబ్కారి ప్రొహిబిషన్ శాఖ జిల్లా సూపరింటెండెంట్, అలాగే జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిని కలిసి గీతా కార్మికుల సమస్యలను వివరించి మెమోరాండం సమర్పించడం జరిగింది . ఈ సందర్భంగా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ గత రెండు సంవత్సరాలుగా వరంగల్ జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్నటువంటి గీతా కార్మికులకు రావలసిన ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని తక్షణం చెల్లించాలని, తాటి ఈత చెట్లు ఎక్కే ప్రతి గీతా కార్మికుడికి సభ్యత్వాలు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి సొసైటీలో గీతా కార్మికుల భద్రత కోసం అవసరమైన సేఫ్టీ మోకులు అందించాలని వారు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా తాటి చెట్లు, ఈత చెట్లను అక్రమంగా నరికేవారిపై కఠిన చర్యలు తీసుకొని, నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని కోరారు. గౌడ సొసైటీలకు ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం కొనివ్వాలని కూడా మెమోరాండంలో పేర్కొన్నారు. తాడిచెట్టు పై నుండి పడి చనిపోయిన, వికలాంగుడైన వారికి బీసీ వెల్ఫేర్ నుండి ఇచ్చే తాత్కాలిక భృతి 25 వేల రూపాయలు మరియు 15 వేల రూపాయలను పెండింగ్ లో ఉన్నటువంటి వాటిని వెంటనే ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ , రాష్ట్ర కార్యదర్శి తీగల లక్ష్మణ్ గౌడ్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ జనగాం వెంకటేశ్వర్లు గౌడ్, ఉమ్మడి జిల్లా యువజన గౌడ సంఘం అధ్యక్షులు గౌడిశాల సూరజ్ గౌడ్, మూకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు అనంతుల రమేష్ గౌడ్, రాయపర్తి మండల మాజీ జెడ్పిటిసి, సంఘం మండల అధ్యక్షుడు, రంగు కుమార్ గౌడ్,జిల్లా కార్యదర్శి పంతంగి నరసయ్య గౌడ్ , నర్సంపేట మండల అధ్యక్షులు వేముల రాజు గౌడ్ , వర్ధన్నపేట మండల అధ్యక్షులు పూజారి రఘు గౌడు,జిల్లా నాయకులు వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,గడ్డమీది రమేష్ గౌడ్, నాళం సంపత్ గౌడ్, ,పాలకుర్తి శ్రీనివాస్ గౌడ్,పాలకుర్తి రాజేష్ గౌడ్, బొమ్మగాని శ్రీనాద్ గౌడ్, నెక్కొండ స్టేషన్ మండల అధ్యక్షులు అంబాలా రాంగోపాల్ గౌడ్ వెంకటేశ్వర్లు గౌడ్, శీలం కర్ణాకర్ గౌడ్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, చిర్రా వెంకటస్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం
# ఎప్పుడూ అండగా ఉంటుంది

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



ఆత్మకూర్/ **కదిలించే వార్త/ నవంబర్ 21 :** ఆత్మకూరు మరియు దామెర మండలాలకు చెందిన 67 మంది లబ్ధిదారులకు 67 లక్షల7వేల 72 రూ విలువ గల కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు మరియు 21 మంది లబ్ధిదారులకు 6 లక్షల44 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మరియు 5 గురికి 2లక్షల50వేల రూపాయల ఎస్సీ కార్పొరేషన్ రుణాలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని,నిరుపేదలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.పేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి %ఁ% షాదీ ముబారక్ పథకాలు నిలుస్తున్నాయని,గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ లక్ష్యమన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూ గ్యాస్ సిలిండర్, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు రుణమాఫీ, సన్న వడ్లకు 500 రూ బోనస్, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

# అక్రిడియేషన్ కార్డు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని అడిషనల్ కలెక్టరు కు వినతి పత్రం ఇచ్చిన టీడబ్ల్యూజేఫ్ నేతలు

## జర్నలిస్టులపై దాడుల నియంత్రణకై జిల్లా స్థాయి కమిటీని నియమించాలి



హనుమకొండ **కదిలించే వార్త/ నవంబర్ 21 :**వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి .వి. రాజు గౌడ్, అంతడపుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. టిబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం రోజున హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి కి టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే వర్కింగ్ జర్నలిస్టులు తమ వృత్తిలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది జర్నలిస్టులు దాదాపు దారిద్ర్యరేఖకు దిగువన ఉండి ఈ వృత్తిని కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాలు, వివిధ అభివృద్ధి పనులను కథనాల రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్తూ జర్నలిస్టులు తమ వృత్తి ధర్మాన్ని నెరవేరుస్తున్నారని గుర్తుచేశారు. ఈ క్రమంలో తమ సమస్యలు, హక్కులను ప్రభుత్వ దృష్టికి, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ స్థాయిలో పరిష్కరించాలని కోరారు. జిల్లాలో గత 20 ఏళ్ళు గా జర్నలిస్టులకు నివేషణ స్థలాలు ఇవ్వలేదని కేవలం రెండు జర్నలిస్టు సొసైటీలకు ప్రభుత్వం భూమి కేటాయించిందని అది కూడా అన్యాక్రాంతం అవుతుందని దాన్ని కాపాడాలని కలెక్టర్ ను కోరారు. అలాగే గత 20 ఏళ్లుగా ఏ సొసైటీలో లేని జర్నలిస్టులకు కూడా నివేశన స్థలాలు అందజేయాలని, ఈ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలైనా ఇంత వరకు వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వకపోవడం శోచనీయమని ఇప్పటికైనా అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని జర్నలిస్టులపై దాడుల నియంత్రణకై జిల్లా స్థాయి కమిటీని నియమించి జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు దామర రాజేందర్, కోశాధికారి ఈసంపెల్లి రమేష్, సంయుక్త కార్యదర్శి ఈర్ల తిలక్, పశ్చిమ నియోజకవర్గం అధ్యక్షుడు గిరెడ్డి అనిల్ రెడ్డి, కార్యదర్శి దామెర వెంకటేష్, సంపత్ రెడ్డి, అంకేశ్వరపు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# టెట్ నుండి మినహాయిస్తూ పార్లమెంటులో చట్ట సవరణ చేయాలి

## అధ్యక్షులు అచ్చ సుదర్శన్



పరకాల/నడికూడ **కదిలించే వార్త/ నవంబర్ 21 ::** టెట్ నుండి మినహాయిస్తూ పార్లమెంటులో చట్ట సవరణ చెయ్యాలని పి ఆర్ టి యు నడికూడ మండల శాఖ అధ్యక్షుడు అచ్చ సుదర్శన్ అన్నారు. సెప్టెంబర్ 01, 2025 రోజున సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఉపాధ్యాయులందరూ ఉద్యోగంలో కొనసాగాలంటే రెండు సంవత్సరాల లోపు తప్పనిసరి గా టెట్ పాస్ కావాలని, ఇది ఉపాధ్యాయులను ఎంతో మనోవేదనకు గురి చేస్తుందన్నారు. 30 సంవత్సరాల సర్వీసు కలిగిన ఉపాధ్యాయులు, ప్రస్తు తం టెట్ రాసి పాస్ కావడం అంటే చాలా శ్రమ, వేదనతో కూడుకున్న పని అన్నారు. అందువల్ల కేంద్ర ప్రభుత్వం స్పందించి విద్యా హక్కు చట్టం 2009లోని సెక్షన్ 23 అండర్ 2 సెక్షన్ ను సవరించి, ఉపాధ్యాయులకు 2010 కంటే ముందు నియామకమైనటువంటి ఉపాధ్యాయులు అప్పుడు ఉన్న ఎన్సీ ఈ ఆర్టీ నిబంధనల ప్రకారం నియామకమైన ఉపాధ్యాయులు కాబట్టి, టెట్ నుండి మినహాయింపు ఇస్తూ చట్ట సవరణ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా చట్టం చేసినప్పటి నుంచి ఏదైనా అమలు చేయాలి కానీ అంతకు ముందు ఇంప్లిమెంట్ చేయడం ఏమిటని అన్నారు. చట్ట సవరణ చేయాలనే డిమాండ్ తొ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పులగం దామోదర్ రెడ్డి, సుంకరి బిక్షం గౌడ్ ఢిల్లీలో ఉండి కేంద్ర ప్రభుత్వంలోని విద్యాశాఖ మంత్రిని, ఇతర మంత్రులను ఎన్సిటిఈ అధికారులను కలుస్తూ చట్ట సవరణ కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు.

# దళితుల ఆస్తులకు రక్షణ కల్పించండి

## బాధితులు సురేష్ కుమార్



కడప **కదిలించే వార్త/ నవంబర్ 21 :** దళితుల ఆస్తులకు రక్షణ కల్పించాలని,తమ స్థలం కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు సురేష్ కుమార్ ఆరోపించారు. శు క్రవారం ఈ సందర్భంగా కడప నగరంలోని వైయస్సార్ ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామాంజనీయ పురం లోని జర్నలిస్టు కాలనీ నందు 2019లో సర్వేనెంబర్ 424/1 నందు ఉన్న పది సెంట్లు స్థలాన్ని కొన్నామన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకున్నామన్నారు. వాటికి ప్రతి సంవత్సరం వేకంట్ ల్యాండ్ టాక్స్ చెల్లిస్తున్నామన్నారు. ఇప్పుడు ఆ ప్రాంతంలో భూములకు రేటు పెరగడం వలన ఎర్ర కండవాలు కట్టుకున్న కొంతమంది మా స్థలాన్ని వంక పోరంబోకు స్థలం అని ఆరోపిస్తూ పలు విధాలుగా కబ్జా గురి చేసే దానికి ప్రయత్నిస్తూ వచ్చారు. 2024లో మా స్థలానికి కావాల్సిన బౌండరీస్ ను ఎమ్మార్వో ద్వారా సర్వే చేయించి ప్రహరీ గోడ చుట్టూ నిర్మించుకున్నామన్నారు. మేము ఉద్యోగరీత్యా నెల్లూరులో పనిచేస్తుంటే మా స్థలంలో నుంచి డ్రైనేజ్ కాలువ అంటూ పెద్ద పెద్ద గుంతలు తవ్వించి మా ఆస్తిని నాశనం చేస్తున్నారని ఆరోపించారు. ప్రముఖ పత్రికలో 30 సెప్టెంబర్2025 మా స్థలాన్ని చూపిస్తూ వంకను కూడా వదల లేదంటూ వారే ప్రచురింప చేశారని ఆరోపించారు. మా స్థలానికి సంబంధించిన పత్రాలను పై అధికారులకు చూపించాం అన్ని సక్రమంగా ఉన్నాయన్నారు. మాకు సంబంధం లేదంటూ ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ కూడా చెప్పారు. కానీ ఇప్పుడు మేము ఇల్లు కట్టుకొని సచివాలయంలో అర్జీ పెట్టుకుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు పేపర్లో వచ్చిన శీర్షికను చూపిస్తూ పర్మిషన్ ఇయ్యకుండా అడ్డుకుంటున్నారని అలాగే ఉన్నత వర్గాలను చెందిన వారికి రాజకీయ నాయకులకు పర్మిషన్ ఇచ్చినారు, మాది దళిత వర్గము అని చిన్నచూపు చూస్తూ వేధిస్తున్నారని పై అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, భాస్కర్, సివి. రమణ, తదితరులు పాల్గొన్నారు.

# బీటెక్ రవి రెచ్చగొట్టే రాజకీయాలు

# మానుకొని అభివృద్ధి పై దృష్టి పెట్టు



పులివెందుల **కదిలించే వార్త/ నవంబర్ 21 :** పులివెందుల వాళ్ళను పిల్లుల తో పోల్చే ఆదినారాయణ రెడ్డిని బీటెక్ రవి దైవంతో పోల్చుకుంటే సేవాగుణం ఉన్న భారతమ్మను మదర్ థెరిస్సా అంటే నీకు ఉలుకు ఎందుకు ఆదినారాయణ రెడ్డి ని విమర్శించితే సొంత కుటుంబం నుంచి ప్రతి స్పందన ఉండదు కానీ బిటెక్ రవికి మాత్రం స్పందించకుంటే నిద్ర పట్టదు ఇంతకు బీటెక్ రవి తెలుగుదేశం లో ఉన్నాడా లేక బీజేపీ లో ఉన్నాడో ప్రజలకు అర్థం అవ్వడం లేదు ఆదినారాయణ రెడ్డి పై అంత ప్రేమ ఉంటే నువ్వు కూడా జమ్మలమడుగు వెళ్లి మీ అన్న తో కలిసి దందాలు చేసుకో 4 పార్టీలు మారి 4 సార్లు గెలిచిన ఆదినారాయణ రెడ్డి కంటే ప్రజా సమస్యల పై పోరాటం చేస్తున్న జగనన్న కు తోడుగా చిత్తశుద్ధి తో ఉన్న సతీష్ రెడ్డి ని విమర్శించడం హాస్యాస్పదం వివేకానంద రెడ్డి కేసు గురించి మాట్లాడకపోతే నీకు రాజకీయ భవిష్యత్ ఉండదు అన్నట్లు ప్రతీ ప్రెస్ మీట్ లో నీకు టాపిక్ ఉండాల్సిందే చంద్రబాబు కేసు లు వాదించే సిద్ధార్థ లుద్రా నే సునీత తరుపున వాదించడం వెనుక తెలుగుదేశం పార్టీ కి వివేకానంద కేసు కు మధ్య ఉన్న సంబంధం ఏంటో ప్రజలకు అర్థం కావడం లేదు అధికారం, పోలీసుల అండ దండలతో నోటికి వచ్చినట్లు మాట్లాడటం రెచ్చగొట్టి గొడవలు సృష్టించడం గొప్ప విషయం కాదు,ప్రజా సమస్యలపై చంద్రబాబు ను ప్రశ్నించి నిధులు తెచ్చే ప్రయత్నం చేస్తే బాగుంటుంది జెడ్పి ఎన్నికల ముందు నువ్వు మీ శ్రేణులను రెచ్చగొట్టి వైసిపి నాయకుల పైన చేయించిన దాడులు , అక్రమ కేసు లు గురించి మర్చిపోయి నువ్వు తాడిపత్రి వివాదం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. పులివెందుల ఉప ఎన్నికల్లో నువ్వు చంద్రబాబు కలిసి రెచ్చగొట్టే వ్యాక్యలు చేయడం తోనే గ్రామాల్లో ప్రజలు రాళ్ళు రువ్వడం జరిగింది,ఆ సమయం లో జగన్ మోహన్ రెడ్డి కాదు, కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉన్నది. రాబోయే స్థానిక సంస్థల్లో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించే దమ్ము ధైర్యం ఉందా , గత జెడ్పీఎన్నికల్లో మా ఎంపి అవినాష్ రెడ్డి గారు ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలకు వచ్చే దమ్ము ఉందా అని సవాలు విసిరితే అసలు ప్రజాస్వామ్యం కాదు ప్రజలే లేకుండా ఓటింగ్ జరిపిన నీకు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత లేదు

# విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం

## ప్రత్యేక ఆదాలతు కార్యక్రమం ముఖ్య అతిథిగా పాల్గొన్న

## చైర్ పర్సన్ రిటైర్డ్ జడ్జి శ్రీనివాస ఆంజనేయ మూర్తి.




పులివెందుల **కదిలించే వార్త/ నవంబర్ 21:** మీ సమస్యను మా సమస్యగా భావించి తప్పకుండా న్యాయం చేస్తాం ఆర్థిక సభ్యులు మధు కుమార్ విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదు పరిష్కారానికి తాము ఎల్లప్పుడు కూడా అందుబాటులో ఉంటాం సాంకేతిక సభ్యులు శ్రీనివాస్ బాబు దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరిస్తాం విజయలక్ష్మిజి ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అహర్నిశలు పనిచేస్తున్నామని అందులో భాగంగానే విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం ఏర్పాటు చేశామని చైర్ పర్సన్ రిటైర్డ్ జడ్జి శ్రీనివాస ఆంజనేయ మూర్తి తెలిపారు. శు క్రవారం పట్టణంలోని డివిజన్ ఆఫీస్ కాంపౌండ్ ఆవరణలో విద్యుత్ ప్రజా కళా వేదిక వద్ద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస ఆంజనేయమూర్తి మాట్లాడుతూ నిరంతరం విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుతు పంపిణీ చేస్తూ ఎక్కడ కూడా సమస్యలు లేకుండా విధులు నిర్వహిస్తున్నామని అలాగే నిత్యం రైతులు, కస్టమర్లతో కూడా సమావేశాలు నిర్వహిస్తూ వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నామని విద్యుత్తు వినియోగదారులు కూడా మాకు సహకరించి మీ సమస్యల పైన తెలిపితే తప్పకుండా న్యాయం చేస్తామని తెలిపారు. ఇంకా ఎవరైనా వినియోగదారులు దీర్ఘకాలిక సమస్యలు ఉంటే రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే వెంటనే సమస్యలను పరిష్కరించే విధంగా అడుగులు వేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.బి.ఆర్.ఎస్ సంబంధించిన అధికారులు మరియు డి ఈ ప్రసాద్ రెడ్డి, ఏడి ఈ గురు మోహన్ రెడ్డి, ఏడి సుధాకర్ రెడ్డి, ఏ ఏ ఓ ఆఫీసర్ విజయలక్ష్మి, టెక్నికల్ డిపార్ట్మెంట్ ఏఈ హరిణి, ఏఈ జగదీష్ రెడ్డి, రమేష్ రెడ్డి, సబ్ ఇంజనీర్ జాఫర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దోమల నియంత్రణ - మనందరి బాధ్యత

## జిల్లా మలేరియా అధికారి. శ్రీమతి. మనోరమ



తొండూరు **కదిలించే వార్త/ నవంబర్ 21:** తొండూరు: సంతకొవ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆగుడూరు లో జరుగుతున్న ఫ్రైడే డ్రైడే మరియు వైద్య శిబిరం కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి శ్రీమతి. మనోరమ గారు ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేసి, పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన కార్మికులు బ్రిడ్జి నిర్మాణం పని నిమిత్తం ఆగుడూరు కు వచ్చిన కార్మికులకు దోమకాటుకు గురి కాకుండా తీసుకోవాలసిన జాగ్రత్తలు గురించి వివరించడమైనది. ఈ కార్యక్రమములో జిల్లా మలేరియా అధికారి. శ్రీమతి. మనోరమ మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతల సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్ కు అందజేయాలి అని, ఎవ్వరికైనా మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికత్స అందించి మలేరియా వచ్చిన వ్యక్తి గ్రామములో ఫీవర్ సర్వే, లార్వా సర్వే చేసి గ్రామములోని ప్రజలందరికీ రక్తపరీక్షలు చెయ్యాలని, ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాదుల గురించి అవగాహన కల్పించాలని, తప్పని సరిగా ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తల దగ్గర టార్చ్ లైట్ తో లార్వాను గుర్తించాలని అని, ప్రతి ఒక్కరు దోమతెరాలు వాడలి అని,ప్రతి శుక్రవారం ఫ్రైడే-డ్రైడే నిర్వహించాలని, పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలి అని శ్రీమతి. మనోరమ



అన్నారు. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్రమణ్యం, సూపర్ వైజర్ రాధా సి.హెచ్.ఓ. నందిశ్వర్ రెడ్డి ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజాయి సరఫరా, విక్రయాలకు పాల్పడిన ఐదుగురి ముఠాకు

# 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు చెరో రూ 1 లక్ష జరిమాన

అనంతపురం, క్రైమ్, **కదిలించే వార్త/ నవంబర్ 21 :** సంచలన తీర్పు వెలువరించిన అనంతపురం మొదటి జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి స్పెషల్ పి.పి, దర్యాప్తు అధికారులు, నిందితులకు శిక్షలు పడేలా కృషిచేసిన అధికారులు, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ పి.జగదీ

**శిక్షలు పడింది వీరికే...**

. జె.గంగాధర్ వయసు 36 సంవత్సరాలు, రుద్రంపేట అనంతపురం . జె.స్వాతి వయసు 34 సంవత్సరాలు, రుద్రంపేట నంతపురం . మేకల ప్రసాద్ వయసు 40 సంవత్సరాలు తాటిచెర్ల గ్రామం అనంతపురం రూరల్ మండలం షేక్ గౌసియా, వయసు 44 సంవత్సరాలు, పొట్టి శ్రీరాములు కాలనీ అనంతపురం 5. షేక్ హాజీవలీ, వయసు 28 సంవత్సరాలు, తిమ్మాపురం గ్రామం, గుంతకల్లు మండలం.. అడవాల చంద్రశేఖర్ వయసు 30 సంవత్సరాలు, భైరవ నగర్ ఓల్డ్ టౌన్ అనంతపురం ( %ణఅవఎ )

**వీరిపై నమోదైన కేసు వివరాలు :**




**సదరు కేసుకు సంబంధించి వివరాలు :**

అనంతపురం జిల్లాకు చెందిన 6 ) ఈ ఆరుగురు నిందితులు గంజాయి విక్రయిస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు అనంతపురం స్పెషల్ డ్యూటీ ఆఫీసర్ మారుతీరావు, అప్పటి స్థానిక టౌన్ శ్రీనివాసులు మరియు సిబ్బంది కలిసి దాడులు నిర్వహించారు. 1 జె.గొండ గంగాధర్ 2 జె .స్వాతి ఇంటిలో తనిఖీ చేయగా 30 కేజీల గంజాయి 18.07.2020 సీజ్ చేశారు. 3.మేకల ప్రసాద్ దగ్గర 10 కేజీలు, 4. షేక్ గౌసియా దగ్గర 10 కేజీలు 5. షేక్ హాజీవలి దగ్గర 2 1/2 కేజీలు గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. త్వరితగతిన దర్యాప్తు చేపట్టి అనంతరం అనంతపురం 1 నందు సి.ఐ %=%. ప్రతాప్ రెడ్డి దాఖలు చేశారు ఈ కేసు లో అనంతపురం జిల్లా మొదటి అదనపు సెషన్స్ జడ్జిలి శ్రీమతి %జ%. సత్యవాణి మేడం ఈ కేసులో 05 మంది సాక్షులను విచారించిన తర్వాత నేరం రుజువైనందున ఈరోజు ఐదుగురికి 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు చెరో రూ 1 లక్ష జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించారు. ఆరవ నిందితుడు చనిపోయాడు. ఈ కేసును %రాజాశ్రీ, ౣా ౣా% లక్ష్మీనారాయణ ప్రాసిక్యూషన్ తరపున వాదించారు. అనంతపురం జిల్లా గౌరవ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, విభాగం సి.ఐ %ూ% .విజయ భాస్కర్ గౌడ్ మరియు టౌన్ జగదీశ్ గార్ల పర్యవేక్షణలో కోర్టు లైజర్ ఆఫీసర్ శ్రీనివాసులు, కానిస్టేబుళ్లు రామమోహన్, కుళ్లాయప్పలు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పరచి, నిందితులకు శిక్ష పడేందుకు తమ వంతు కృషి చేశారు. వీరందర్నీ జిల్లా ఎస్పీ అభినందించారు.

# పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు చేయకుండా

# విమర్శలు చేసుకోవడం సరైనది కాదు.

## ప్రజల నివాసం ప్రాంతం లో పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కారం చూపండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పులివెందుల ఇంచార్జి మనోహర్



పులివెందుల **కదిలించే వార్త/ నవంబర్ 21:** పులివెందుల నియోజకవర్గం పరిధిలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయకుండా విమర్శలు చేసుకోవడం,పులివెందుల మున్సిపాలిటీలో పరిధిలోని నివాస ప్రాంతాలలో పెండింగ్లో ఉన్న సిసి రోడ్లు డ్రైనేజీని పూర్తి చేయకుండా ఒకరినొకరు ఇరు పార్టీలో విమర్శించు కోవడానికి సరిపోయిందని సిపిఎం పార్టీ జిల్లా కార్య దర్శి సభ్యులు, పులివెందల ఇంచార్జి నాయకులు మనోహర్,పులివెందుల సిపిఎం నాయకుడు గఫూర్ శుక్రవారం గఫూర్ డ్రైవింగ్ స్కూల్ లో ఒక పత్రిక ప్రకటన లో మాట్లాడుతూ గత వైస్సార్సీపీ అధికారం లో ఉన్నప్పుడు పులివెందుల నియోజకవర్గం అభివృద్ధి కి చేయడం జరిగినది. 2024సంవత్సరం లో కూటమి అధికారం లోకి రావడం జరిగినది .అప్పటి నుండి నియోజకవర్గం లో మిగిలిన పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయకుండా కూటమి నాయకులు వైస్సార్సీపీ నాయకుల పై విమర్శలు చేయడం దారుణం,మిగిలిన పనులను పూర్తి చేసి విమర్శలు చేస్తే బాగుంటుంది తప్ప ప్రజలను ఇబ్బందులు కు గురి చేస్తూ విమర్శలు చేసుకోవడం సమాజసం కాదని అన్నారు. పెండింగ్లో ఉన్న మెడికల్ కాలేజ్ ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కూటమి నాయకుల కృషి చేయాలి, పులివెందుల మున్సిపాలిటీలో పెండింగ్లో ఉన్న సిసి రోడ్లు డ్రైనేజీ సమస్యలను పూర్తి చేయాలి, జగనన్న గృహాలను పూర్తి చేసి ప్రజలకు అందించాలి పూర్తి చేస్తామని కూటమి నాయకులు పలుకుతున్నారు తప్ప నేటికీ ఎలాంటి ముందడుగు లేకపోవడం దారుణం అన్నారు.. అధికారంలో ఎవరున్నా అభివృద్ధికి కృషి చేయాల్సినటువంటి అవసరం ఉన్నదని తెలిపారు .అభివృద్ధి చేయడం అత్యంత కీలకంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు అన్ని గమనిస్తూ ఉంటారని తెలిపారు. కనుక అభివృద్ధి పనులు కుంటూ పడకుండా వేగంగా అభివృద్ధి జరిపి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు.. విమర్శలు, ప్రతి విమర్శలు కాకుండా అభివృద్ధికి పెద్ద ఎత్తున కృషి చేయాల్సినటువంటి అవసరం పాలకుల పైన ఉన్నదని తెలిపారు.

# ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా

# పరిషత్ చైర్ పర్సన్ పర్యటన కార్యక్రమ వివరాలు



అనంతపురం **కదిలించే వార్త/ నవంబర్ 21:** జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్యం క్రింద పనిచేస్తున్న తొమ్మిది మంది సీనియర్ అసిస్టెంట్ లకు పరిపాలనాధికారులుగా పదోన్నతులు కల్పిస్తూ ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ , జడ్పీ కార్యాలయంలోని వారి చాంబర్ నందు స్థల నియామక ఉత్తర్వులను (సి.రవి-యం.పి.పి బ్రహ్మసముద్రం, యల్.శ్రీనివాసులు-జడ్.పి.పి అనంతపురము, డి.పూర్ణ కళాధర్-యం.పి.పి వజ్రకరూరు, కె.టి.శ్రీధర్ శర్మ-యం.పి.పి కనగానపల్లి, కె.భీమలింగ స్వామి-యం.పి.పి రొద్దం, టి.అశోక్ కుమార్ రెడ్డి-యం.పి.పి నల్లచెరువు, యం.ఏకాంబరేస్వరయ్య-యం.పి.పి గోరంట్ల, యస్.అబ్దుల్ రహీమ్-యం.పి.పి గుడిబండ మరియు పి.సురేష్ రెడ్డి-యం.పి.పి తాడిమర్రి)



అందించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పదోన్నతి పొందిన ఉద్యోగులు వ్యవస్థకు, శాఖకు మంచి పేరు తీసుకువచ్చేలా భాద్యతగా ప్రజలకు సేవలు అందించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ జి.శివ శంకర్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి జి.వెంకట సుబ్బయ్య ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ సిబ్బంది మరియు పదోన్నతి పొందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో పారిశుధ్య కార్మికులకు

# దుస్తులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





పరకాల **కదిలించే వార్త/ నవంబర్ 21:** హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలో ప్రముఖ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం నందు నవంబర్ 17 తేది చివరి కార్తీక సోమవారం నాడు నిర్వహించిన మహా రుద్ర యాగ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహా రుద్ర యాగంలో తమ సేవలు వినియోగించుకున్నందుకు మర్యాదపూర్వకంగా మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తువులను పంపిణీ చేసి సన్మానించారు అదే విధంగా అధికారులకు, కార్యనిర్వాహ సభ్యులకు, శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.

# రాప్తాడు మండల కేంద్రంలో

# ఎన్టీఆర్, పరిటాల రవి విగ్రహాల ఏర్పాటుకు శ్రీకారం

## స్థానిక నాయకులతో కలిసి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

## త్వరలోనే విగ్రహ ఏర్పాట్లు ప్రారంభమవుతాయన్న సునీత



రాప్తాడు నియోజకవర్గం, **కదిలించే వార్త/ నవంబర్ 21:** రాప్తాడు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్, మాజీమంత్రి, టిడిపి నాయకులు పరిటాల రవీంద్ర విగ్రహాల ఏర్పాటుకు ఎమ్మెల్యే పరిటాల సునీత శ్రీకారం చుట్టారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో ఎన్టీఆర్ తో పాటు పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఉంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే సునీత శుక్రవారం సాయంత్రం టిడిపి నాయకులతో కలిసి విగ్రహాల ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేస్తే బాగుంటుందని స్థానిక నాయకులు ప్రతిపాదించారు. దీంతో పాటు రెండు మూడు చోట్ల వారు స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గానికి అందించిన సేవలకు గాను ఎన్టీఆర్ తో పాటు పరిటాల రవీంద్ర విగ్రహాలు ఏర్పాటు చేయాలని అనుకుంటున్నామని.. త్వరలోనే ఎందుకు సంబంధించిన పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.

# ఇంకా జగన్ రెడ్డి పాలన నడుస్తోందనుకుంటున్నారా..?

## 3వ డివిజన్ బూత్ ఇన్చార్జ్ గోపాల్ దాడి మీద తీవ్రంగా స్పందించిన టిడిపి నాయకులు

## దాడిని ఖండించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

## ఆసుపత్రిలో గోపాల్ ను పరామర్శించిన జిల్లా అధ్యక్షుడు

## వెంకటశివుడు యాదవ్, అర్బన్ టిడిపి నాయకులు

## ఇలాంటి దాడులకు మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరిక



అనంతపురం, **కదిలించే వార్త/ నవంబర్ 21:** వైసిపి నాయకులు ఇంకా జగన్ రెడ్డి పాలన సాగుతోందని అరాచకాలు దాడులకు పాల్పడుతున్నారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, అర్బన్ టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడవ డివిజన్లో బూత్ ఇన్చార్జ్ గోపాల్ పై వైసీపీ నాయకులు దాడి చేయడాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న గోపాల్ ను జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి నాయకులు పరామర్శించారు. దాడి ఎలా జరిగిందన్న అంశాల గురించి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, అర్బన్ టిడిపి నాయకులు మాట్లాడుతూ వైసిపి నాయకులు అధికారం పోయిన ఇంకా వారి సహజ దోరణి మారడం లేదన్నారు. గతంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఇలాంటి దాడులు అనేకం చేశారని మండిపడ్డారు. ఇప్పుడు కూడా ఇలాంటి దాడులు చేస్తూ ఉంటే చూస్తూ ఊరుకోమన్నారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ఇలాంటి వాటిని ఉపేక్షించదని హెచ్చరించారు. కేవలం బూత్



ఇన్చార్జిగా నియమితులయ్యారన్న అక్కసుతో ఇలా దాడులకు పాల్పడతారా అంటూ నిలదీశారు. తాము కూడా ఇలాంటివి చేసినందుకు సిద్ధంగా ఉన్నామని.. కానీ మా అధినాయకుడు నేర్పిన క్రమశిక్షణ అడ్డుపడుతోందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి మీ జగన్ రెడ్డి కాదు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కాదన్నది గుర్తుపెట్టుకోవాలన్నారు. వెంటనే ఈ దాడికి పాల్పడిన కార్పొరేటర్ కుమారమ్మ భర్త కృష్ణమూర్తి, రాణి నగర్ షామీర్, హెూటల్ సురేష్ రెడ్డి, బాబా, దూదేకుల దస్తగిరి, శివలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇలా దాడులు చేస్తే భయపడే వెనక్కు తగ్గుతారనుకోవద్దని..మీ అరాచకాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# భయభ్రాంతులకు గురిచేసిన

# మతిస్థిమితం లేని వ్యక్తి చేష్టలు




తిరుపతి,**కదిలించే వార్త/ నవంబర్ 21:** తిరుపతిలోని మధుర నగరలో తమిళనాడు చెందిన ఓ మతిస్థిమితం లేని వ్యక్తి శుక్రవారం ఉదయం రెండు గంటల సమయంలో ప్రజలందరూ ఎవరి ఇంట్లో వారు నిద్రించు సమయంలో వచ్చి నానా బీభత్సం సృష్టించాడు. కనబడిన వాహనాలపై రాళ్లు రూపుతూ గృహాలపై రాళ్లవుతూ రకరకాల వికృతి చేష్టలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశాడు వివరాల్లోకి వెళితే అతను తమిళనాడులోని తిరుత్తని ప్రాంతానికి చెందిన వాడని కుటుంబంలో ఏదో కలహాల కారణంగా మతిస్థిమితం పోగొట్టుకొని తిరుపతి చేరుకున్నాడని అర్ధరాత్రి సమయం లో విచ్చట ఉన్న వాహనాలపై విధ్వంసం సృష్టిస్తూ రాలురువ్వుతూ కనిపించాడని ప్రత్యక్షంగా చూసిన సిపిఎం నాయకుడు సిఐటియు జిల్లా కార్యదర్శి తెలిపారు. బెంగళూరుకు చెందిన రవికాంత్ అనే ఓ వ్యక్తి కారును అద్దాలు పూర్తిగా పగలగొట్టాడని తెలిసిందే అని తెలిపాడు. ఈ విషయాన్ని సంబంధించిన అలిపిరి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు వచ్చి మానసిక రోగంతో బాధపడుతున్న మతిస్థిమితం అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారని ఆయన వెల్లడించారు. సమాజంలో యాంత్రిక జీవనం పెరిగిపోవడంతో క్షణం తీరిక లేక చిన్న పిల్లలు మొదలు ఉద్యోగస్తుల వరకు వృద్ధుల వరకు మానసికంగా ఎన్నో విధులు పడుతూ జీవనం గడుపుతున్నారని కుటుంబ విలువలు విస్మరించి మానవయ్య సంబంధాలు సన్నగిల్లడంతో ఇలా ఆర్థిక ఇబ్బందులతోనూ మరి ఇతర కుటుంబ సమస్యలతోనూ చాలామంది ఇక్కట్లు పడుతున్నారని అందులో భాగంగానే ఇతను మానసికంగా చాలా బలహీనుడు అవ్వడంతో ఇలా మధ్య స్థిమితం పోగొట్టుకొని ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆయన తెలిపారు. సమాజంలో మనీ కంటే మానవ విలువలు ఎంత అవసరమని దాని పరిరక్షించుకోవాల్సిన అవసరం మనందరి పైన ఉందని ఆయన సమాజానికి సందేశం అందించారు.

# తిరుచానూరులో వైభవంగా

# లక్ష్మీ కాసులహారం శోభాయాత్ర

## గజ, గరుడ వాహనాల్లో అమ్మవారికి అలంకరణ

## టీటీడీ ఈవో శ్రీ అనిల్‌కుమార్ సింఘాల్



తిరుపతి ప్రతినిధి**కదిలించే వార్త/ నవంబర్ 21:** తిరుమల శ్రీవారి లక్ష్మీ కాసులహారం శోభాయాత్ర శుక్రవారం తిరుచానూరులో వైభవంగా జరిగింది. ముందుగా తిరుమల శ్రీవారి ఆలయం నుండి అదనపు ఈవో శ్రీ వెంకయ్య చౌదరి లక్ష్మీ కాసులహారాన్ని తిరుచానూరులోని శిల్పారామం %-% పసుపుమండపం వద్దకు తీసుకొచ్చారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంగళవాయిద్యాలు, భజనలు, కోలాటాల నడుమ శోభాయాత్రగా మాడ వీధుల గుండా ఆలయానికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా టీటీడీ ఈవో మాట్లాడుతూ, శ్రీవారి ఆభరణాలలో లక్ష్మీ కాసులహారం అత్యంత ప్రధానమైందని, పౌర్ణమి గరుడసేవ సందర్భంగా ఈ హారాన్ని శ్రీ మలయప్పస్వామి వారికి అలంకరిస్తామని తెలిపారు. సాక్షాత్తు స్వామివారు ధరించే ఈ హారాన్ని గజవాహనం, గరుడవాహన సేవల సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారికి అలంకరించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. సోమవారం రాత్రి జరుగనున్న గజ వాహనానికి విస్తృతంగా ఏర్పాట్లు చేసినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో జేఈఓ శ్రీ వి.వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 25న మహిళా రిజర్వేషన్ చట్ట
# సవరణ పై బిసి మహిళల ఒకరోజు దీక్ష
### మహిళా నగర అధ్యక్షురాలు ఎన్ యశోద




తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త/ నవంబర్ 21:** మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణ చేసిన అనంతరం మహిళ రిజర్వేషన్ బిల్లులు అమలు జరపాలన్న ప్రధాని డిమాండ్ పై ఈనెల 25వ తేదీన మంగళవారం తిరుపతి ఓల్డ్ మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ఆవరణలో ఒకరోజు దీక్షను నిర్వహించనున్నామని నగర అధ్యక్షురాలు ఎన్ యశోద పిలుపునిచ్చారు తిరుపతి ప్రెస్ క్లబ్లో శుక్రవారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు గౌడు మాట్లాడుతూ జాతీయస్థాయిలో జనగణన లో కుల గణన తిరిగి అటుపై నియోజకవర్గాల పునర్విభజన చేసిన అనంతరమే మహిళా రిజర్వేషన్లు అమలు జరపాలని వారు డిమాండ్ చేశారు మహిళ రిజర్వేషన్లు దేశంలోని అన్ని వర్గాల మహిళలతో కలిపి 33% ఇవ్వడం వలన బలహీనవర్గాలకు చెందిన ఓమహిళ రిజర్వేషన్లు దేశంలోని అన్ని వర్గాల మహిళలతో కలిపి 33% ఇవ్వడం వలన బలహీనవర్గాలకు చెందిన ఓ బీసీ మహిళలకు అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన చెందారు. అన్ని రంగాలలో ఓబీసీ మహిళలు అగ్రకుల మహిళలతో పోటీపడి ఎన్నికలలో గెలవడం అసాధ్యమన్నారు పార్లమెంటు చట్టం చేసిన విధంగా ఉన్నదున్నట్లుగా అమలు చేస్తే 100% అగ్రకుల మహిళలతోనే పార్లమెంటు నింపబడుతుందన్నారు ఓబీసీ మహిళలు ఒక్కరు కూడా నేటి జనాధిక్య పెత్తందారీ వర్గ రాజకీయాలలో పాల్గొని అగ్రకుల మహిళలు ఓడించి చట్టసభలలో అడుగుపెట్టగలగే పరిస్థితి లేదన్నారు. ఓ బి సి మహిళలకు సబ్ కోటానిస్తూ సవరణ చేసిన అనంతరమే మహిళ రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పలువురు బీసీ నాయకులు సోమశేఖర్ ఆచారి మధు వాసు గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం



అనంతపురం **కదిలించే వార్త/ నవంబర్ 21:** ఈగల్ ఐజీపీ ఆ.కే. రవికృష్ణ, ఐపీఎస్ ఆదేశాలతో మరియు అనంతపురం జిల్లా ఎస్పీ జగదీశ్, సూచనల మేరకు,అనంతపురం పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాలలో "డ్రగ్స్ వద్దు బ్రో" అవగాహన కార్యక్రమం హనుమంతు ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ఈగల్ సెల్ లక్ష్యాలు, ఆపరేషన్ గరుడా కింద మెడికల్ షాపుల తనిఖీలు, రైలు తనిఖీలు ద్వారా డ్రగ్స్ రవాణాపై చేపట్టిన చర్యలు, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కింద స్కూల్స్ పరిసరాల్లో %జుూూా% చట్టం అమలు వంటి కార్యక్రమాలు వివరించబడ్డాయి. మత్తుపదార్థాల వాడకంతో కలిగే శారీరక%–%మానసిక హానులు, డ్రగ్స్ వాడిన/అమ్మిన/రవాణా చేసిన వారిపై %చీణూూ% చట్టం ప్రకారం ఉండే కఠిన శిక్షలు, ఆస్తుల జప్తు వంటి విషయాలు విద్యార్థినులకు తెలియజేయడమైనది. స్కూల్‌కు 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తులు అమ్మితే నేరమని, డ్రగ్స్‌కు సంబంధించిన ఏవైనా సమాచారం ఉన్నచో ఈగల్ టోల్ ఫ్రీ 1972 మరియు 8977781972 వాట్సాప్ నంబర్‌లకు తెలియచేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని వివరించడమైనది. అలాగే ఈగల్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను ఫాలో కావాలని సూచించడంతో పాటు, విద్యార్థినులు మంచి అలవాట్లు అలవరచుకుని దురలవాట్లకు దూరంగా ఉండాలని ప్రోత్సహించబడింది. చివరగా విద్యార్థినులు ఏకకంఠంతో డ్రగ్స్ వద్దు బ్రో" అని నినదించారు. ఈగల్ సెల్ అనంతపురం.

## మంత్రి సవితమ్మ ను కలసిన
# సోమందేపల్లి ముస్లిం మైనారిటీ నాయకులు.



పెనుగొండ **కదిలించే వార్త/ నవంబర్ 21:** పెనుకొండ లోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు సవితమ్మ ని మర్యాదపూర్వకంగా ముస్లిం మైనారిటీ లు కలిశారు ఈ సందర్భంగా సోమందేపల్లి మండల కేంద్రంలో ఉన్న ఈద్గా కు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని మంత్రి సవితమ్మ ను కోరారు .వారి సమస్యలను విని తప్పకుండా ఈ సమస్యకు త్వరలో పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.

# 23న సద్గురు మలయాళ స్వామి విగ్రహ ప్రతిష్టాపన
### సద్గురు మలయాళ స్వామి ఆశ్రమ పూర్వపు విద్యార్థులు వెల్లడి

తిరుపతి ప్రతినిధి**కదిలించే వార్త/ నవంబర్ 21:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆధ్యాత్మిక ప్రబోధానికి శ్రీకారం చుట్టిన సద్గురు మలయాళ స్వామి విగ్రహ ప్రతిష్టాపనకు ఏర్పేడు మలయాళ స్వామి ఆశ్రమ పూర్వపు విద్యార్థులసంఘం ఆధ్వర్యంలో మలయాళ స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఈనెల 23 వ ప్రతిష్టాపన చేయనున్నట్టు పూర్వ పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ వితపు బాలసుబ్రమణ్యం, విశ్రాంత ఆచార్యులు వెంకటరమణారెడ్డిలు తెలిపారు. తిరుపతి ప్రెస్టేజ్ లో శుక్రవారం ఉదయం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఏర్పేడు వ్యాసాశ్రమ శత వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఈ విగ్రహ ప్రతిష్టాపనకు శ్రీకారం చుట్టామని తెలిపారు. కేవలం పూర్వపు విద్యార్థులు ఇతర ఆధ్యాత్మిక భక్తులు సహాయ సహకారులతో దాదాపు 25 లక్షల రూపాయలు వసూలు చేయడం జరిగిందని దీనితో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు.. ఈ విగ్రహాన్ని ఏర్పేడు సమీపంలోని సీతారాంపురం వెంకటగిరి మార్గమధ్యంలో కూడలి వద్ద ఏర్పాటు చేశామన్నారు. ఈ మహత్కార్యానికి పూర్వ విద్యార్థులతో పాటు స్వామివారి శిష్యులు భక్తులు ఏర్పేడు మండల పరిషత్ ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. మహర్షి సద్గురు మలయాళ స్వామి వారి పేరు తెలుగు నేలపై తెలియని వారు ఉండాలని కేరళలో సంఘసంస్కర్తగా సూపర్ షెడ్యులైన నారాయణ గురు పరంపరకు చెందిన వారిని కేరళ నుంచి వచ్చి ఇక్కడ తిరుమల లోని భూగర్భ తీర్థంలో 12 సంవత్సరాల సుదీర్ఘ తపస్సు చేసి ఆయన భగవత్ సాక్షాత్కారం పొందాలని తెలిపారు 1925 సంవత్సరంలో ఏర్పేడు వద్ద వ్యాసాశ్రమాన్ని స్థాపించారని తెలిపారు. కులాలపాతీతంగా వయో వృద్ధ భేదాలు లేకుండా మహిళలకు కూడా భగవద్గీత నేర్చుకోవచ్చునని ఆయన ఆనాడే ప్రజలలో చైతన్యం కలిగించారని తెలిపారు. సద్గురు బోధనలో ప్రేమ దయ మానవత్వం సమానత్వం వంటి సుగుణాలు ఉంటాయని తెలిపారు. అటువంటి ఆధ్యాత్మిక తత్పరుడైన వ్యాసాశ్రమ పీఠాధిపతి సద్గురు మలయాళ స్వామి వారిపై భక్తితో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఈ విగ్రహ ప్రతిష్టాపనకు కోల్పోయినట్లు వారి పేర్కొన్నారు ఈ విలేకరుల సమావేశంలో బలరామరాజు రంగయ్య నాయుడు, డాక్టర్ రామయ్యలు పాల్గొన్నారురామయ్యలు పాల్గొన్నారు

# ఆవుల జాతరకు ఉమామహేశ్వర నాయుడు ని
# ఆహ్వానించిన మహంతాపురం వైసీపీ నాయకులు



కళ్యాణదుర్గం **కదిలించే వార్త/ నవంబర్ 21:** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం మహంతాపురంలో ఈనెల 24వ తారీఖున జరుగు ఆవుల జాతరకు కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడుని ఆయన వ్యవసాయ క్షేత్రంలో మహంతాపురం గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆహ్వానించారు. అనంతరం కళ్యాణదుర్గం పట్టణంలోని ఉమామహేశ్వర నాయుడు స్వగృహంలో వైసీపీ నాయకులకు విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జగన్, ఎంపీటీసీ ఈరన్న, సింగిల్ విండో రాయుడు,సోమశేఖర, ఈశ్వర్, ఓబులేసు, జి.కె.రాజు, దొడ్డయ్య, రాధాకృష్ణ, అశోక్,నిరంజన, శ్రీనివాస్లు తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఉన్న ప్రతి ఇంటిపై సోలార్ ప్యానల్స్ ఉండాలి

పీఎం సూర్య ఘర్ పథకం పై ప్రతి ఒక్కరికీ
అవగాహన కల్పించండి
మెప్మా అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం
పీఎం సూర్య ఘర్, స్మార్ట్ స్ట్రీట్
మార్కెట్లు, తృప్తి క్యాంటీన్ల పై సమీక్ష



అనంతపురం,**కదిలించే వార్త/ నవంబర్ 21:** అవకాశం ఉన్న ప్రతి ఇంటి మీద పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కనిపించాలని మెప్మా అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో మెప్మా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ప్రధానంగా పీఎం సూర్య ఘర్, స్ట్రీట్ ఫుడ్స్, తృప్తి క్యాంటీన్ల ఏర్పాటుపై చర్చించారు. ఇప్పటి వరకు ఎంత మంది పీఎం సూర్య ఘర్ పథకానికి దరఖాస్తు చేసుకున్నారు.. ఎంత మంది యూనిట్స్ ఏర్పాటు చేసుకున్నారన్నది ఆరా తీశారు. క్షేత్ర స్థాయిలో ప్రతి గృహ వినియోగదారునికి ఈ పథకంపై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా దీని పై అందిస్తున్న సబ్సిడీలు, ఎస్సీ, ఎస్టీలకు ఉన్న రాయితీల గురించి తెలియజే యాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై సోలార్ ద్వారా గృహానికి అవసరమైన విద్యుత్ ను ఉత్పత్తి చేసుకోవచ్చన్నారు. దీని వలన విద్యుత్ బిల్లులు పూర్తిగా తగ్గుతాయన్నారు. అదనపు వాట్ ల సామార్థ్యంతో ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ ప్రభుత్వానికి విక్రయించవచ్చన్నారు. ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరోవైపు మహిళా పారిశ్రామికవేత్తలకు స్వయం ఉపాధి కల్పించడానికి తృప్తి క్యాంటీన్లను ప్రభుత్వం తీసుకొస్తోందన్నారు. డ్వాక్రా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు మెప్మా, ఇతర సంస్థలు పెట్టుబడి, కంటైనర్లు, యంత్రాలు వంటి అవసరాలకు సహాయం చేయనున్నట్టు చెప్పారు. అనంతపురం నగరంలో ఈ క్యాంటీన్లు ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళికల గురించి చర్చించారు. వీధి వ్యాపారులకు ఆధునిక, సాంకేతికతతో కూడిన అంగళ్లను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం తీసుకొచ్చిన స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్ పథకం కింద లబ్ధిదారులను ఎంత మందిని ఎంపిక చేశారన్నది తెలుసుకున్నా. పథకం యొక్క ప్రయోజాలను వారికి వివరించి.. లబ్ధిదారుల జాబితాలను సిద్ధం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు...

# గత ఐదేళ్ల వైసీపీ పాలనంతా కక్షలు, కార్పణ్యాలే.. ఎమ్మెల్యే దగ్గుపాటి

అర్బన్ టీడీపీ కార్యాలయంలో
ప్రజా సమస్యల పరిష్కార వేదిక
ప్రతి ఒక్కరితో ఓపిగ్గా మాట్లాడి సమస్యలు
విన్న ఎమ్మెల్యే దగ్గుపాటి
మార్చి చివరి నాటికి టిడ్కో ఇళ్లు పూర్తి
చేస్తామన్న ఎమ్మెల్యే
త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వంకల
ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణం







అనంతపురం,**కదిలించే వార్త/ నవంబర్ 21:** గత ఐదేళ్ల వైసిపి పాలన కక్షలు, కార్పన్యాలతో సాగిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో ఇవాళ ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి నాయకులతో కలిసి ప్రజలు, కార్యకర్తలు నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతి ఒక్కరితో ఓపిగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఇందులో టిడ్కో నిర్మాణాలు, పింఛన్లు, రేషన్ కార్డులు తొలగింపు, వైసిపి నాయకులు తమ భూములు కబ్జా చేస్తున్నారన్న ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ గత ప్రభుత్వంలో టిడ్కో ఇళ్లను సర్వనాశనం చేశారని విమర్శలు చేశారు. 2014 నుంచి 19 వరకు ఎక్కడి వరకు నిర్మాణాలు ఉన్నాయో.. అక్కడికే పరిమితం చేశారన్నారు. వీటిపై రుణాలు తీసుకొని అప్పులు కూడా పెట్టి పోయారంటూ విమర్శలు చేశారు. రాష్ట్రం ఆర్థికంగా లోటులో ఉన్నప్పటికీ టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. మార్చి చివరి నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. అలాగే గత ప్రభుత్వంలో టీడీపీ సానుభూతిపరులన్న కారణంతో 80 ఏళ్ల వృద్ధుల పింఛన్లు కూడా తొలగించారని... ఇలాంటి వాటినింటిని పరిశీలిస్తున్నామని.. త్వరలోనే కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు అందజేస్తామని స్పష్టం చేశారు. కొందరు వైసీపీ నాయకులు అమాయకుల భూములను కబ్జాలు చేస్తున్నారని.. వీటి పై చట్టపరంగా ముందుకు వెళ్తామన్నారు. నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొస్తామని గతంలో హామీ ఇచ్చామని.. త్వరలోనే ఇది కార్యరూపం దాలుస్తుందన్నారు. గత ప్రభుత్వం 11 లక్షల కోట్ల రూపాయల అప్పులు పెట్టిపోవడం వల్ల ఆర్థికంగా సమస్యలు ఉన్నాయని.. అందుకే కొన్ని హామీల అమలు ఆలస్యం జరుగుతొందన్నారు. కానీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మాత్రం కచ్చితంగా నిర్మిస్తామన్నారు. నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ కూడా త్వరలోనే నిర్మాణం చేపడతామన్నారు. వర్షాల కారణంగా డంపింగ్ యార్డ్ లో చెత్త తరలింపు ఆలస్యమైందని.. ఈ ప్రక్రియ ప్రస్తుతం వేగంగా సాగుతోందన్నారు. ఇక్కడ ఉన్న చెత్తనంతా పూర్తిగా తొలగించి ఒక పార్కు కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. నగరంలో ఎప్పుడు లేని విధంగా రోడ్లు, డ్రైనేజీలు వంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, రంగాచారి, కడియాల కొండన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని ఘనంగా
## సత్కరించిన క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులు



అనంతపురం,**కదిలించే వార్త/ నవంబర్ 21:** అనంతపురం నియోజకవర్గ 4వ క్లస్టర్ ఇంచార్జ్ గా వన్నూరప్ప గారు నియమితులైన సందర్భంగా 10వ డివిజన్ క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులు అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ గారిని ఘనంగా సత్కరించారు. క్లస్టర్ ఇంచార్జ్ గా రెండవసారి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కి వన్నూరప్ప కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కో క్లస్టర్ బోయపవన్, యూనిట్ ఇన్చార్జిలు మహేంద్ర, టైలర్ సీనా, రామసుబ్బయ్య, నరేంద్ర చౌదరి, సంజీవ రాయుడు వెంకటేష్, డివిజన్ అధ్యక్షులు జూటూరు నాగరాజు, కడ్డీ శ్రీనివాసులు బూత్ ఇన్చార్జిలు పద్మావతి, రాజేష్ నాయుడు ఈశ్వరమ్మ ,ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర నాయుడు కు
# సన్మానం చేసిన యువ నాయకులు





కళ్యాణదుర్గం **కదిలించే వార్త/ నవంబర్ 21:** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు మాదినేని ఉమామహేశ్వర నాయుడు ని నియమించినందుకు శెట్టూరు మండలం మాకొడికి తాండకు చెందిన యువ నాయకులు ధర్మపాల్ నాయక్ స్వామి, బాలునాయక్, సుమంత్ నాయక్, బాలు నాయక్, వెంకటేశులు, రవి, వాలియా బాబు, నాగరాజు, మహేష్, భాష నాయక్, శంకర్ నాయక్, దమ్మ బాలు నాయక్, గంగాధర్ నాయక్, రాజిక్ నాయక్, లాలా నాయక్, ప్రభాకర్, పీర్ల రాజు, కిష్ట నాయక్ రతన్ సింగ్ నాగ నాయక్, శివ శంకర్ నాయక్, మిచ్చ నాయక్,కోళ్ళు నాయక్ లు ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి దుశ్శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ని చేసుకునేందుకు అందరం అహర్నిశలు కష్టపడి పని చేద్దామని తెలియజేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి కళ్యాణ లక్ష్మి
## షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి



పరకాల **కదిలించే వార్త/ నవంబర్ 21:** హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణం, పరకాల, నడికూడా మండలాలకు చెందిన 55 మంది లబ్ధిదారులకు 55 లక్షల 64వేల 80రూ విలువగల కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులు, 27 మంది లబ్ధిదారులకు 6 లక్షల 78500 రూ విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిలుస్తుంది అని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడ బిడ్డల పెళ్ళికి వరంగా మారిందన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వా నిర్లక్ష్యం వైఖరి వల్ల కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆలస్యం అయ్యాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సకాలంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందేలా కృషి చేస్తామని తెలిపారు. పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. నిరు పేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, ఏకకాలంలో రైతు రుణమాఫీ, పేద ప్రజలకు ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా, సన్న వడ్లకు రూ 500 బోనస్, ఇందిరమ్మ ఇల్లు, ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అంచలంచలుగా అమలు చేస్తున్నామని తెలిపారు.

## ఉల్లికల్లు గ్రామ సమస్యలపై ఆర్డీఓ కేశవనాయుడు ని కలిసి
## వాల్మీకి సేవాదళ్ సంగం పార్లమెంట్ అధ్యక్షుడు బుల్లెట్
## లింగమయ్య. పుష్ప నారాయణ రెడ్డి విన్నవించారు



అనంతపురం,**కదిలించే వార్త/ నవంబర్ 21:** అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలోని ఉల్లికల్లు గ్రామం వద్ద ఉన్న డ్యాం కారణంగా గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో, సమస్య పరిష్కారం కోసం వాల్మీకి సేవాదళ్ నాయకులు ఆర్డీఓ కేశవ నాయుడు ని కలిసి అర్జీ అందజేశారు. వాల్మీకి సేవాదళ్ పార్లమెంట్ అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య, తాడిపత్రి టౌన్ అధ్యక్షుడు పుష్ప నారాయణరెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో నాయకులు ఆర్డీఓ కి గ్రామ పరిస్థితిని వివరించారు. గ్రామస్తుల తరఫున తెలిపారు: ఉల్లికల్లు గ్రామం పక్కనే ఉన్న డ్యాం నీళ్లు గ్రామంలోకి చేరి ఇళ్లను ముంచెత్తే ప్రమాదం నెలకొంది. డ్యాం పునాదుల కింద నీళ్లు ఊరిపోవడంతో గ్రామం మొత్తానికి ముంపు భయం వెంటాడుతోంది. ప్రజల భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని, గ్రామం తరఫున న్యాయం జరగాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు: బుల్లెట్ లింగమయ్య పుష్ప నారాయణరెడ్డి బోడాయిపల్లి ఆది (ఎస్సీ/ఎస్టీ) గంగరాజు ఉల్లికల్లు బాలన్న ఉల్లికల్లు రామకృష్ణ ఉల్లికల్లు బాలకృష్ణ ఉల్లికల్లు జయకృష్ణ ఉల్లికల్లు పెద్ద శివరెడ్డి ఉల్లికల్లు చిన్న చౌరెడ్డి ఉల్లికల్లు రాజు ఉల్లికల్లు పెద్దరాజు మరియు స్థానిక వాల్మీకి సేవాదళ్ నాయకులు అందరూ ఏకస్వరం గా "ఉల్లికల్లు గ్రామానికి న్యాయం జరగాలి గ్రామం ముంపు ముప్పు నుండి రక్షించాలి" అని డిమాండ్ చేశారు. ఆర్డీఓ సమర్పించిన అర్జీపై అవసరమైన చర్యలు తీసుకునేందుకు హామీ ఇచ్చినట్లు సమాచారం.

## “”కుష్టు వ్యాధి కి అన్ని ప్రభుత్వ
## ఆసుపత్రులలో మందులు లభిస్తావి “”
### డా .జయలక్ష్మి.డి యల్ ఏ టి ఓ.



అనంతపురం, వైద్యం, **కదిలించే వార్త/ నవంబర్ 21:** జిల్లా వ్యాప్తంగా వైద్య మరియు ఆరోగ్యశాఖ సిబ్బంది చేత జరుగుతున్న లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపు ప్రోగ్రామ్ ను జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టీబీ అధికారి డా జయలక్ష్మి గార్లదిన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల పరిధిలో జరుగుతున్న కుష్టు వ్యాధి ఇంటింటి సర్వే విధానాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సర్వే నిర్వహించే వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు ముఖ్యంగా గ్రామాల్లో సర్వే సందర్భంలో ప్రజలు కు అవగాహన కల్పించాలని ఆదేశించారు కుష్టు వ్యాధి అతి సాధారణ వ్యాధి అని , 6 నెలలు లేదా ఒక సంవత్సరము పాటు మల్టీ డ్రగ్ థెరఫీ మందులు వాడితే ఏ దశ లో అయినా పూర్తి గా నయం అవుతుంది అని తెలపాలని అలాగే ఈ సర్వే లో ఇంట్లో ఉండే ప్రతి ఒక్కరిని స్క్రీనింగ్ చేయాలని ,స్పర్శ లేని మచ్చలు లేదా అనుమానపు లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపాలని అక్కడ కుష్టు కేసు గా నిర్ధారణ అయిన తరువాత ఎం డి టి చికిత్స అందించాలని అలాగే ఆ కుటుంబం లో ని వ్యక్తులకు సింగిల్ డోస్ రిఫార్మ్పిన్ చికిత్సలు అందించాలని తెలిపారు ఈ కారక్రమంలో పి యం ఓ నాగన్న పి ఎచ్ సి సిబ్బంది , ఏ యన్ యం లు ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ ఏ బి డి యం
# పోర్టల్ లో రిజిస్ట్రీ చేసుకోవాలి
### అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఇ బి దేవి



అనంతపురం, వైద్యం, **కదిలించే వార్త/ నవంబర్ 21:** జిల్లాలో ప్రవేట్ నర్సింగ్ హోమ్, హాస్పిటల్ క్లినిక్స్, ప్రారంభించే ప్రతి ఒక్కరూ డాక్టర్స్, స్టాఫ్ నర్సు, హెచ్ పి ఆర్, అనగా హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ రిజిస్ట్రీ కోసం ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్, ( ఏ బి డి ఎం ) పోర్టల్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు, రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు ఈ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. అనంతరం హెచ్ ఎఫ్ ఆర్ అనగా హెల్త్ ఫెసిలిటీ రిజిస్ట్రీ నందు నమోదు చేయని వారిపై ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ను అనుసరించి ఆసుపత్రి పర్మిషన్ , రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసేందుకు అనర్హులని ఆమె తెలిపారు ఇప్పటికే నిర్వహణలో వున్న ఆసుపత్రుల వారు కూడా విధిగా 15 రోజులలోగా తప్పని సరిగా ఏ బి డి యం పోర్టల్ లో ఎచ్ పి ఆర్ ,ఎచ్ ఎఫ్ ఆర్ రిజిస్రీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఉన్నత అధికారుల తనికీలలో చూపించాలని తెలిపారు లేనిపక్షం లో లైసెన్స్ రద్దు చేయబడునని తెలిపారు

## శబరిమల వెళ్ళు యాత్రికులు ఆరోగ్యజాగ్రత్తలు తీసుకోవాలి."

### డా. ఈ.బి.దేవి.డి యం ఎచ్ ఓ



అనంతపురం, వైద్యం, **కదిలించే వార్త/ నవంబర్ 21:** శబరిమల వెళ్ళు యాత్రికులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి పలు సూచనలు చేశారు శబరిమల యాత్రకు వెళ్లి నదుల్లో స్నానం చేసేటప్పుడు మీ ముక్కును మూసుకోవాలని మీ ముక్కులోకి నీరు చేరకుండా మీ ముక్కును మూసుకొని ఉండేలా జాగ్రత్త వహించా లని తద్వారా ఇన్ఫెక్షన్లు వ్యాప్తి చెందకుండా అరికట్టడమే కాకుండ తమకు సోకకుండ వుంటుందని తెలిపారు,అలాగే యాత్రికులకు ఒంట్లో నలతగా అనిపిస్తే భక్తుల కోసం ఏర్పాటు చేసిన ఆరోగ్య కేంద్రం నుంచి వైద్య సహాయం తీసుకోవడంలో ఏమాత్రం ఆలస్యం చేయకూడదని, రెగ్యులర్ గా వాడే మందులను తీర్థయాత్ర సమయంలో మానేయకూడదని ఇప్పటికే మీరు ఏదైనా అనారోగ్యానికి చికిత్స పొందుతున్నట్లయితే యాత్ర సమయంలో ను ఔషదాలు, ప్రిస్క్రిప్షన్ లను మీ వెంట ఉంచుకోవాలని, తీర్థయాత్రలకు వెళ్లడానికి ముందే నడక ,కొన్ని వ్యాయామాలు ప్రాక్టీసు చేయడం త్తమమని , తీర్థయాత్ర సమయంలో పరిశుభ్రమైన గోరువెచ్చని నీటిని మాత్రమే త్రాగాలని అలాగే ఆహారం తీసుకునే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని ,అలాగే తాజగా వండిన మూతలు వుంచిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన చేయకుండ టాయిలెట్లను ఉపయోగించా లని తరువాత మీ చేతుల్ని సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని పలు వ్యక్తి గత ఆరోగ్య జాగ్రత్తలు తెలియపరచారు యాత్రికులు ఆరోగ్య జాగ్రత్తలు ఖచ్చితంగా పాటించి శబరిమల యాత్ర పరిపూర్ణం చేసుకోవాలని కోరారు.

## కడప కలెక్టరేట్‌లో జిల్లా విశ్వవిద్యాలయాలపై సమీక్షా సమావేశం

### హాజరైన పియుసి చైర్మన్ కూన రవికుమార్ మరియు శాసనమండలి సభ్యులు రాంగోపాల్ రెడ్డి





పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 21:** కడప జిల్లా కలెక్టరేట్‌లో యోగి వేమన యూనివర్సిటీ, ఇడుపులపాయ ట్రిబుల్ ఐటీ, డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ తో పాటు జిల్లాలోని ఇతర విశ్వవిద్యాలయాల పనితీరుపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ పియుసి ఆధ్వర్యంలో విస్తృతంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పియుసి చైర్మన్ కూన రవికుమార్ అధ్యక్షత వహించగా, శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సహా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో విశ్వవిద్యాలయాల అకడమిక్, పరిపాలనా, ఆర్థిక వ్యవస్థలపై సమగ్ర నివేదికలను అధికారులు కమిటీ ముందు ప్రవేశపెట్టారు. శాసనమండలి సభ్యులు భూమి రెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ప్రవేశాలు, విద్యార్హతల ప్రమాణాలు, బోధనా సిబ్బంది నియామకాల్లో పారదర్శకత, యూనివర్సిటీలలో జరుగుతున్న సాంకేతిక అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, నిధుల వినియోగం, నిర్వహణ వ్యయాలు, పరిశోధన కార్యక్రమాల పురోగతి వంటి అంశాల పై వివరణ కోరారు. యోగి వేమన యూనివర్సిటీలో జరిగిన అక్రమ పద్ధతుల ఉద్యోగ నియామకాలపై కమిటీ సభ్యులు తీవ్రంగా స్పందించారు. నియామకాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. జిల్లాలో ఉన్న విశ్వవిద్యాలయాలు రాష్ట్ర విద్యా అభివృద్ధికి కేంద్రమని పేర్కొన్న కమిటీ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన అన్ని చర్యలను వెంటనే అమలు చేయాలని సూచించింది. భవిష్యత్తులో కూడా విశ్వవిద్యాలయాల పనితీరుపై కఠినంగా పర్యవేక్షణ కొనసాగుతుందని పియుసి సభ్యులు స్పష్టం చేశారు.

## సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులతోసమీక్షా



అనంతపురం, **కదిలించే వార్త/ నవంబర్ 21:** అనంతపురము జిల్లా బీసీ స్టడీ సర్కిల్‌లో, బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి ఖుష్బూ కోఠారి ఆధ్వర్యంలో సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు మరియు వసతి గృహ సంక్షేమ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో మాట్లాడిన డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి ఖుష్బూ కోఠారి, వసతి గృహాల నిర్వహణలో పారదర్శకత, బాధ్యత, సమర్థత అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని సంక్షేమ శాఖల సమన్వయపూర్వక నిర్వహణ కోసం రూపొందించిన ప్రత్యేక యాప్ లో వసతి గృహాలకు సంబంధించిన వివరాలు తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని సూచించారు. అలాగే, యాప్‌లో అప్లోడ్ చేస్తున్న ఫోటోలు మరియు సమాచారం కృత్రిమ మేధస్సు ద్వారా పరిశీలించబడతాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, అన్ని వసతి గృహ సంక్షేమ అధికారులు తమ విధులను పూర్తి బాధ్యతతో, నిజాయితీతో, నిబద్ధతతో నిర్వర్తించాలని ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమం, ఆహార నాణ్యత, హాస్టల్ మెయింటెనెన్స్, పారిశుధ్యం, రికార్డు నిర్వహణ వంటి అంశాలలో నిర్లక్ష్యం చోటు చేసుకోరాదని ఆమె అన్నారు. అదనంగా, హాస్టళ్ల యొక్క వ్యవస్థపై స్పష్టమైన అవగాహన కల్పించారు. తరువాత, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నందున, మధ్యాహ్న సమయంలో సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులతో కూడా ఇదే అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.



## 'మీ డబ్బు... మీ హక్కు' పై అవగాహన: జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురం, **కదిలించే వార్త/ నవంబర్ 21:** అనంతపురము జిల్లాలో క్లెయిమ్ చేసుకోని సొమ్ము బ్యాంకుల్లో నిలిచిపోయిన వారికి ఈ సొమ్మును సరైన డిపాజిటర్లకు లేదా వారి చట్టపరమైన వారసులకు తిరిగి అందించే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం మీ డబ్బు... మీ హక్కు అనే విస్తృత అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా జాయింట్ కలెక్టర్ శివనారాయణ్ శర్మ తెలిపారు. ఈ మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నరేష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 4.87 లక్షల క్లెయిమ్ కాని ఖాతాలు ఉన్నాయని తెలిపారు. వీటిలో నిల్వ ఉన్న మొత్తం విలువ సుమారు రూ.107.65 కోట్లు అన్నారు. వీటిలో వ్యక్తిగత డిపాజిటర్ల ఖాతాలు రూ.86.74 కోట్లు, సంస్థాగత ఖాతాలు రూ.8.80 కోట్లు, ప్రభుత్వ ఖాతాలు రూ.12.1 కోట్లు ఉన్నాయన్నారు. క్లెయిమ్ కాని ఈ డిపాజిట్లను తిరిగి పొందేందుకు ప్రజలకు బ్యాంకులు సులభమైన మార్గాలను అందుబాటులో ఉంచాయన్నారు. క్లాక్ టవర్ సర్కిల్ వద్ద వున్న కెనరా బ్యాంకు నందు జరిగిన సమావేశానికి కెనరా బ్యాంకు రీజినల్ మేనేజర్ శ్రీనివాసులు, కెనరా బ్యాంకు అనంతపురము మెయిన్ బ్రాంచ్ డిఎం హేమంత్, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ శ్రీహరి, అన్ని బ్యాంకు కోఆర్డినేటర్లు, ఇన్సురెన్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డులలో నెలకొన్న సమస్యలకి పరిష్కారం

### సమస్యల పరిష్కారానికి కృషి చేసిన బీటెక్ రవికి కృతజ్ఞతలు



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 21:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో నెలకొన్న సమస్యలపై వార్డు ప్రజలు తుగుట్ల మధుసూదన్ రెడ్డి కి తెలుపుగా, వెంటనే పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి తెలియజేయగా వెంటనే సమస్యల పరిష్కారానికి మార్గం చూపే విధంగా ప్రయత్నం చేయడం జరిగిందని వార్డు ప్రజలు బీటెక్ రవికి , మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వివరాలకి వెళితే తూగుట్ల మధుసూదన్ రెడ్డి పట్టణంలోని పలు కాలనీలలోని డ్రైనేజీ, వాటర్, రోడ్డు సౌకర్యాలపై ప్రజలు పడుతున్న అవస్థలపై నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవితో మాట్లాడగా ఆయన అధికారులతో ఈ సమస్యలపై చరవాణిలో మాట్లాడారు. అక్కడికి వచ్చిన ప్రజలకు సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజలు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీటెక్ రవి రెచ్చగొట్టే రాజకీయాలు మానుకొని అభివృద్ధి పై దృష్టి పెట్టు

### బీటెక్ రవి వ్యాఖ్యలపై వైకాపా నాయకుల మండిపాటు



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 21:** బీటెక్ రవి వైకాపా శ్రేణులను రెచ్చగొట్టే మానుకొని పులివెందుల అభివృద్ధిపై దృష్టి సారిస్తే బాగుంటుందని వైకాపా నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం పులివెందులలోని జగన్ క్యాంపు కార్యాలయం నందు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పులివెందుల వాళ్ళను పిల్లులతో పోల్చే ఆదినారాయణ రెడ్డిని బీటెక్ రవి దైవంతో పోల్చుకుంటే సేవాగుణం ఉన్న భారతమ్మను మదర్ థెరిస్సా అంటే నీకు ఉలుకు ఎందుకు ఆదినారాయణ రెడ్డిని విమర్శించితే సొంత కుటుంబం నుంచి ప్రతి స్పందన ఉండదు కానీ బిటెక్ రవికి మాత్రం స్పందించకుంటే నిద్ర పట్టదు ఇంతకు బీటెక్ రవి తెలుగుదేశం లో ఉన్నాడా లేక బీజేపీ లో ఉన్నాడో ప్రజలకు తెలపాలని, ఆదినారాయణ రెడ్డి పై అంత ప్రేమ ఉంటే నువ్వు కూడా జమ్మలమడుగు వెళ్లి మీ అన్న తో కలిసి దందాలు చేసుకో 4 పార్టీలు మారి 4 సార్లు గెలిచిన ఆదినారాయణ రెడ్డి కంటే ప్రజా సమస్యల పై పోరాటం చేస్తున్న జగనన్నకు తోడుగా చిత్తశుద్ధి తో ఉన్న సతీష్ రెడ్డి ని విమర్శించడం హాస్యాస్పదం, వివేకానంద రెడ్డి కేసు గురించి మాట్లాడకపోతే నీకు రాజకీయ భవిష్యత్ ఉండదు అన్నట్లు ప్రతీ ప్రెస్ మీట్ లో నీకు టాపిక్ ఉండాల్సిందే చంద్రబాబు కేసులు వాదించే సిద్ధార్థ లుథ్రా నే సునీత తరుపున వాదించడం వెనుక తెలుగుదేశం పార్టీ కి వివేకానంద కేసు కు మధ్య ఉన్న సంబంధం ఏంటో ప్రజలకు అర్థం కావడం లేదని, పోలీసుల అండ దండలతో నోటికి వచ్చినట్లు మాట్లాడటం రెచ్చగొట్టి గొడవలు సృష్టించడం గొప్ప విషయం కాదని,ప్రజా సమస్యలపై చంద్రబాబు ను ప్రశ్నించి నిధులు తెచ్చే ప్రయత్నం చేస్తే బాగుంటుందని, జెడ్పి ఎన్నికల ముందు నువ్వు మీ శ్రేణులను రెచ్చగొట్టి వైసిపి నాయకుల పైన చేయించిన దాడులు , అక్రమ కేసు లు గురించి మర్చిపోయి నువ్వు తాడిపత్రి వివాదం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉన్నదని. పులివెందుల ఉప ఎన్నికల్లో నువ్వు చంద్రబాబు కలిసి రెచ్చగొట్టే వ్యాక్యలు చేయడం తోనే గ్రామాల్లో ప్రజలు రాళ్ళు రువ్వడం జరిగింది,ఆ సమయం లో జగన్ మోహన్ రెడ్డి కాదు, కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉన్నది. రాబోయే స్థానిక సంస్థల్లో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించే దమ్ము ధైర్యం ఉందా , గత జెడ్పీఎన్నికల్లో మా ఎంపి అవినాష్ రెడ్డి ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలకు వచ్చే దమ్ము ఉందా అని సవాలు విసిరితే అసలు ప్రజాస్వామ్యం కాదు ప్రజలే లేకుండా ఓటింగ్ జరిపిన నీకు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సాంబశివారెడ్డి, భయపురెడ్డి, గంగాధర్ రెడ్డి, పార్నపల్లి కిషోర్ మరియు ఓ రసూల్ పాల్గొన్నారు.

## వివేక హత్య కేసులో ఆదినారాయణ రెడ్డి పై ఆరోపణలతో తీవ్ర నష్టం

### ఆదినారాయణ రెడ్డి ఇంటికి వెళ్లాలంటే నన్ను దాటుకుని వెళ్ళాలి

### వైకాపా నాయకుల విమర్శలపై బీటెక్ రవి మండిపాటు



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 21:** 2019లో జరిగినటువంటి వివేక హత్య కేసులో ఆదినారాయణ రెడ్డిని నిందితుడిగా వైయస్ కుటుంబీకులు పేర్కొనడం కారణంగా ఆ ఎన్నికల్లో ఆదినారాయణ రెడ్డి ఇమేజ్ని డామేజ్ చేయడం జరిగిందని దాని కారణంగానే వైయస్ కుటుంబం పై చేయడం జరుగుతుందని పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. శుక్రవారం పులివెందులలోని టిడిపి కార్యాలయంలో హోట్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా మరియు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధు ఇతర నాయకులతో కలిసి ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదినారాయణ రెడ్డి అన్న ఇంటికి పోవాలంటే ముందు నన్ను దాటుకొని వెళ్లాలని, ఆదినారాయణ రెడ్డి పై వ్యాఖ్యలు చేస్తున్న సతీష్ రెడ్డి 5 సార్లు పోటీ చేస్తే 5 సార్లు ఓడిపోయారని, ఆదినారాయణ రెడ్డి 4 సార్లు పోటీ చేస్తే 4 సార్లు విజయం సాధించారని, ఆదినారాయణ రెడ్డి ని విమర్శించే స్థాయి మీకు లేదు జగన్ రాష్ట్ర స్థాయి నాయకుడు సీఎంగా పని చేశాడు అటువంటి వ్యక్తి మీద ఈ రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే అయిన ఏ లీడర్ అయిన మాట్లాడుతారు ఇక్కడ స్థానిక వైసీపీ నాయకులు జగన్ ని గల్లీ లీడర్ గా చూస్తున్నారు అందుకే జగన్ ని విమర్శించే స్థాయి ఆదినారాయణ రెడ్డి గారికి లేదని మాట్లాడుతున్నారని, చేయని నేరంపై మా మీద నిందలు వేసినప్పుడు ఆ బాధ మీకు కనిపించలేదా అని, వైయస్ జగన్ రెడ్డి హయాంలో ప్రజాస్వామ్యం వెళ్లి విరిసిందన్న సతీష్ రెడ్డి వ్యాఖ్యలు ఏమాత్రం నిజమో ఆయనకే తెలియాలని, 2009, 2011 ఉప ఎన్నికలు మరియు జగన్ హయాంలో మున్సిపల్ ఎన్నికలు మరియు స్థానిక ఎన్నికలు అన్నింటిని ప్రజాస్వామ్య విరుద్ధంగా ఏకపక్షం చేసుకోవడం ఏ మేరకు ప్రజాస్వామ్య పరిరక్షణ సతీష్ రెడ్డి తెలపాలని, పులివెందుల మున్సిపల్ ఎన్నికలలో క్యాడర్ తో విజయం సాధించే సత్తా మాకు కలదని కావున అడ్రస్ లేని వ్యక్తులు తమ పరిధిలో ఉండి పనిచేస్తే మేం కూడా ప్రజాస్వామ్య పరిరక్షణకు ముందుంటామని అలా కాకుండా మీ మాటలతో మా కార్యకర్తలు ఉద్రేక పడితే పరిణామాలు వేరే విధంగా ఉంటాయని హెచ్చరించారు.

## వేములలో క్లీన్ విలేజ్ కార్యక్రమం

### ప్రతీ ఇంటి వద్ద చెత్త సేకరణ కార్యక్రమం





పులివెందుల అర్బన్**కదిలించే వార్త/ నవంబర్ 21:** నవంబర్ 21: పులివెందుల నియోజకవర్గంలోని వేముల మండలంలో స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా నేడు మండల కేంద్రంలోని స్థానిక వేముల గ్రామంలో ప్రత్యేక "క్లీన్ విలేజ్" కార్యక్రమం వేముల మండల డిప్యూటీ ఎంపీడీవో కుమార్ రంగయ్య ఆధ్వర్యంలో గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం,చెత్త సేకరణలో ప్రజల్లో అవగాహన పెంచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,వేముల గ్రామాన్ని ప్రత్యేకంగా ఎంచుకుని,ఉదయం 6 గంటల నుండి గ్రామంలో విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించినట్లు డిప్యూటీ ఎంపీడీఓ తెలిపారు. "గ్రీన్ అంబాసిడర్స్" మరియు "గ్రీన్ గార్డులు" ప్రతి ఇంటి వద్దకు వెళ్లి పొడి చెత్తను సేకరించి,సేకరించిన చెత్తకు బదులుగా ప్రతికిలోకి రెండు రూపాయల విలువలో నిత్యావసర వస్తువులను అందజేయడం "స్వచ్ఛ రథం" కార్యక్రమం ద్వారా జరిగింది.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు పూర్తిగా పరిశుభ్రత,చెత్త సేకరణ పట్ల అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యం అని ఆమె తెలిపారు.మండలంలోని అన్ని శాఖాధికారులు,గ్రామపెద్దలు,మహిళలు,విద్యార్థులు,స్థానికుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా జరిగిందన్నారు.గ్రామస్థులకోసం నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక క్లీన్ విలేజ్ కార్యక్రమం వేముల గ్రామ ప్రాంత పరిసరాల పరిశుభ్రతను కొనసాగించడానికి,సుసంస్కృత గ్రామ సమాజాన్ని నిర్మించడానికి దోహదపడుతుందని డిప్యూటీ ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కుమార్ రంగయ్య,సీనియర్ అసిస్టెంట్ ఉమా మహేశ్వరి,పంచాయతీ సెక్రెటరీ అరుణ్ కుమార్ నాయక్, పంచాయతీ సెక్రెటరీ వీరయ్య, ఎం ర్ సి రామాంజనేయ రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ రమేష్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భారత్ మహిళా ఇంజనీర్, పాలిటెక్నిక్ కళాశాలలో ఫేర్వెల్ ప్రెషర్స్ డే వేడుకల్లో అమీర్ బాబు



కడప **కదిలించే వార్త/ నవంబర్ 21:** కడప నగర శివార్లలోని భారత్ మహిళా ఇంజనీరింగ్, మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఫేర్‌వెల్, ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం ఈ సంద్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన టీడీపీ మైనార్టీ నేత అమీర్‌బాబు, ప్రముఖ వైద్య నిపుణులు షేక్ రబ్బాని విద్యార్థినిలనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చన్నారు. కడప నగరంలో భారత్ విద్యా సంస్థలకు విశేష గుర్తింపు ఉందని, ఇక్కడ చదువుకున్న వారు నేడు దేశ, విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. నేటి ఆధునిక యుగంలో ఆడపిల్లలు సైతం తాము ఎవరికీ తీసిపోమని చాటిచెబుతూ దేశం గర్వించే స్థాయిల్లో ఉన్నారని వివరించారు. ప్రస్తుతం ఇంజనీరింగ్ పూర్తి చేసుకున్న వారితోపాటు కళాశాలల్లో ఇప్పుడిప్పుడే ప్రవేశించిన వారు సైతం ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థినిలు తమ తల్లిదండ్రులు గర్వపడేలా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని వారు సూచించారు. అనంతరం విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాలల యాజమాన్యాలు, ఫ్యాకల్టీలు, విద్యార్థినీలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం ఎంతో దారుణం ...

### ప్రజల సమస్యలను పట్టించుకోని కూటమి ప్రభుత్వం మండల కన్వీనర్ బ్రహ్మానంద రెడ్డి



కణేకల్లు న్యూస్ **కదిలించే వార్త/ నవంబర్ 21:** కనేకల్ మండలం గోపులాపురం గ్రామంలో కోటి సంతకాలు రచ్చబండ కార్యక్రమం శుక్రవారం రోజున నిర్వహించారు. గ్రామ ప్రజలు, మహిళలు, యువత భారీగా హాజరై ప్రభుత్వ ప్రజా సమస్యలను వివరించడంలో చురుకుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు అప్పగించడం తీవ్ర ఆందోళనకరమని, ఇది సామాన్య ప్రజలకు వైద్య సేవలపై భారాన్ని పెంచే ప్రమాదం ఉందని గతంలో వైయస్సార్ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను ఇంటివద్దకి తీసుకొని వెళ్ళామని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు ఇవ్వాలంటే చాలా అవస్థలకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా వైద్య రంగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బ్రహ్మానంద రెడ్డి, హాల్లి నాగరాజు, ఆది సద్గురు చంద్రశేఖర్ రెడ్డి, మారంపల్లి మారెన్న, పుల్లంపల్లి పెద్దిరెడ్డి. గోవర్ధన్ ఎర్రగుంట గోవర్ధన్ హనుమంతు, ప్రకాష్ , కాడప్ప , కృష్ణారెడ్డి,స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ గ్రాఫ్ పాతాళానికి పడిపోయింది.. ఎమ్మెల్యే పరిటాల సునీత

### రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం

### ప్రజల నుంచి పలు సమస్యలపై అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే సునీత

### విద్యుత్ శాఖ అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే అసంతృప్తి

### ప్రజల్ని పదే పదే కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవద్దన్న సునీత





రాప్తాడు నియోజకవర్గం, **కదిలించే వార్త/ నవంబర్ 21:** ప్రజల్లో వైసీపీ గ్రాఫ్ పాతాళానికి పడిపోయింది కాబట్టే.. తమ గ్రాఫ్ పడిందని ప్రచారం చేస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో ఆమె ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రూరల్ మండలానికి సంబంధించిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఇందులో ముఖ్యంగా రోడ్లు, సాగునీరు, తాగునీరు, భూ సమస్యలు, ఇళ్లు, ఇళ్ల పట్టాలు, పింఛన్లు, దారి సమస్యలపై అర్జీలు వచ్చాయి. ఎమ్మెల్యే సునీత ప్రతి ఒక్కరితో మాట్లాడి.. వారి సమస్యకు పరిష్కారం చూపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొన్ని సమస్యలకు అక్కడే పరిష్కారం చూపించారు. పీఏబీఆర్ కాలువ నుంచి చియ్యేడు చెరువుకు నీరు ఇవ్వాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. కక్కలపల్లి, రాచానపల్లి, ఇంద్రజిత్ నగర్, సోమలదొడ్డి, సదాశివ కాలనీలో 600 కుటుంబాల వారికి ఇళ్ల పట్టాల మంజూరు చేయాలని సిపిఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతపురం రూరల్ ఎంఆర్ఓ కార్యాలయాన్ని గతంలో టవర్ క్లాక్ సమీపంలో ఉన్న ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కళ్యాణదుర్గం రోడ్డు నుంచి బళ్లారి రోడ్డు మధ్యలో విద్యుత్ లైన్ లు చాలా క్రిందికి వేలాడుతున్నాయని.. దీనివల్ల స్కూల్ బస్సులకు, వాహనాలకు తగిలి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. విద్యారణ్య నగర్ లో సుమారు 380 కుటుంబాలు నివసించే చోట ఇళ్ల పైభాగాన విద్యుత్తు లైన్లు ఉండడంతో ఇప్పటికే 15మంది వరకు మరణించారన్నారు. అయితే రూరల్ మండలంలో విద్యుత్ శాఖ ఏఈ పని తీరుపై ఎమ్మెల్యే సునీత అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏసమస్య చెప్పిన సరిగా స్పందించడం లేదన్నారు. ఎస్.కె.యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మినిమం స్కేల్ ఉద్యోగులకు 4వేల రూపాయలు జీతం పెంచే విషయం పై విజ్ఞప్తి చేశారు. ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం, బాలలపై వేధింపులు, అత్యవసర హెల్ప్ లైన్ నెంబర్లు వంటి కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రజలను, రైతులను అధికారులు తమ చుట్టూ తిప్పుకోవద్దన్నారు. మండల, గ్రామస్థాయి అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తే ఎక్కువ శాతం సమస్యలు స్థానికంగానే పరిష్కారమవుతాయన్నారు. ఎక్కువ శాతం రెవెన్యూ సమస్యలున్నాయని.. వీటిపై అధికారులు దృష్టి సారించాలన్నారు. అన్నదమ్ములు, రహదారి సమస్యలు వంటి వాటి మీద గ్రామ పెద్దలు చొరవ తీసుకోవాలన్నారు. ఇళ్ల స్థలాలపై ఎక్కువగా విజ్ఞప్తులు వచ్చాయని.. ఇప్పటికే సర్వే కూడా పూర్తి చేశారని.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ త్వరలోనే ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాల కారణంగానే కాస్త ఆలస్యమవుతోందన్నారు. ప్రతి నిత్యం తాము అధికారులకంటే ఎక్కువగా ప్రజల మధ్య ఉంటున్నామన్నారు. ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నామని..గతంలో వైసీపీ నాయకులు ఏ రోజైనా ఇలా ప్రజల మధ్యకు వచ్చారా అని నిలదీశారు. వారి గ్రాఫ్ ఇప్పటికే ప్రజలు తుడిపేశారని.. రానున్న రోజుల్లో ఆ పార్టీ మనుగడే కష్టమని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## మాజీ మంత్రి శైలజానాథ్‌కు మాతృ వియోగం

### సంతాపం తెలిపిన అనంత వెంకటరామిరెడ్డి



అనంతపురం, **కదిలించే వార్త/ నవంబర్ 21:** మాజీ మంత్రి, వైసీపీ శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్ ఇంట విషాదం నెలకొంది. ఆయన తల్లి సాకే గంగమ్మ శుక్రవారం ఉదయం అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషయం తెలియగానే వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నాయక్‌నగర్‌లోని శైలజానాథ్ ఇంటికి చేరుకుని గంగమ్మ మృతదేహానికి నివాళి అర్పించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు అనంత పరామర్శ



అనంతపురం, **కదిలించే వార్త/ నవంబర్ 21:** అనంతపురంలోని సర్వజనాస్పత్రి ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫ్లై ఓవర్‌పై గురువారం రాత్రి టీడీపీ నాయకుల కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డ ఇద్దరు యువకులు ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో చికిత్స పొందుతున్న పాతూరుకు చెందిన బాషా, ఆజాద్ నగర్‌కు చెందిన ఇబ్రహీం ఆస్పత్రిలో బాధితులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై డిప్యూటీ ఆర్ఎంఓ డాక్టర్ హేమలత, డ్యూటీ డాక్టర్లతో ఆరా తీసిన మాజీ ఎమ్మెల్యే, వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన.. కుటుంబ సభ్యుల్లో మనోధైర్యం నింపిన అనంత బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చిన అనంత వెంకటరామిరెడ్డి రోడ్డు ప్రమాద ఘటనపై సీఐ వెంకటేష్ నాయక్‌తో ఫోన్‌లో మాట్లాడిన అనంత.. ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరిన అనంత వెంకటరామిరెడ్డి.



## ఆత్మకూరులో మత్స్యకారుల దినోత్సవ బైక్ ర్యాలీ



ఆత్మకూరు/కదిలించే వార్త, నవంబర్ 21 : శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో 21 నవంబర్ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకొని ఆత్మకూరు మత్స్యకారులు నిర్మాణం జరుగుతున్న పెద్దమ్మ తల్లి దేవాలయం మొదలుకొని పాత బస్టాండ్ మరియు పోచమ్మ తల్లి దేవాలయం ఆత్మకూరు మొత్తం బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మత్స్యకారుల సంఘం చైర్మన్ గుండె పోయిన బిక్షపతి ,ఉపాధ్యక్షులు భయ్యా శ్రీనివాస్ ,కార్యదర్శి కుక్కల రఘుపతి, డైరెక్టర్లు గుండెపోయిన శ్యాం, గుండె బోయిన కుమార్, భయ్యా కుమారస్వామి (రాజు) భయ్యా కుమారస్వామి( బాబు), భయ్యా నరేష్, మాజీ రైతు కోఆర్డినేటర్ మండల మత్స్యకారుల చైర్మన్ భాషా బోయిన సాగర్, కార్యవర్గ సభ్యులు భయ్యా బిక్షపతి, భయ్యా ఐలయ్య గుండెబోయిన అశోక్, బగ్గి శ్రీనివాస్, భయ్యా లక్ష్మణ్ అశోక్, భాషా బోయిన సుధాకర్, డాక్టర్ భాష బోయిన పైడి ,కుక్కల కుమారస్వామి ,భయ్యా మొగిలి ,భయ్యా లక్షలు తదితరులు ఈ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

## "శ్రీ సత్యసాయి జీవన ఉపాధి"
## 100 మంది లబ్ధిదారులకు ఆటో-రిక్షాల పంపిణీ





పుట్టపర్తి, కదిలించే వార్త, నవంబర్ 21 : గౌరవం, ప్రేమ ద్వారా ప్రజల జీవితాలను మార్చాలనే స్వామి యొక్క సంకల్పంచే "శ్రీ సత్యసాయి జీవన ఉపాధి" కార్యక్రమంలో భాగంగా 100 మంది లబ్ధిదారులకు ఆటో-రిక్షాలను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఒడిశా గవర్నర్ హరిబాబు, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ గౌరవనీయులైన ఇతర ప్రముఖులతో కలిసి పంపిణీ చేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి.

## రాష్ట్ర భూ పరిపాలన కమిషనర్ జి జయలక్ష్మికి సాదరంగా ఆత్మీయ ఆహ్వానం పలికిన శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్.





శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్త కదిలించే వార్త, నవంబర్ 21 : భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలలో పాల్గొనడానికి. శుక్రవారం సాయంత్రం పుట్టపర్తి ప్రశాంతి నిలయంలోని శాంతిభవన్ కు విచ్చేసిన రాష్ట్ర భూ పరిపాలన కమిషనర్ జి జయలక్ష్మికి సాదరంగా ఆత్మీయ ఆహ్వానం పలికిన శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్.ఈ సందర్భంగా శతజయంతి ఉత్సవాల నిర్వహణ తీరును, ఏర్పాట్లను, ఈనెల 22న పుట్టపర్తికి విచ్చేయనున్న గౌరవ భారత రాష్ట్రపతి మరియు ఉపరాష్ట్రపతి, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖుల పర్యటనల గురించి రాష్ట్ర భూ పరిపాలన కమిషనర్ కు వివరించిన కలెక్టర్. అనంతరం వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర భూ పరిపాలన కమిషనర్ తగు సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో పెనుగొండ ఆర్డీఓ ఆనంద కుమార్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన 72వ అఖిల భారత సహకార వారోత్సవ వేడుకలు



అనంతపురం కదిలించే వార్త, నవంబర్ 21 : 72వ అఖిల భారత సహకార వారోత్సవ వేడుకలను గురువారం సాయంత్రం ముగింపు సమావేశాన్ని ఘనంగా నిర్వహించినట్లు భారత సహకార శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ బి. శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ ముగింపు సమావేశానికి నా కేంద్రం ప్రిన్సిపాల్ బి. శ్రీనివాసులు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా కస్తూరీ/ ఆర్.ఆర్. కాలేజి ఆఫ్ ఫిజియోథెరపీ, అనంతపురము ప్రొఫెసర్ డాక్టర్ బత్తలపల్లి సత్య రంగా రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సహకార వారోత్సవాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఈ రోజు అంశములో భాగంగా గ్లోబలైజేషన్, డిజిటలైజేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి పరిణామాలు, వ్యాపార రంగంలో అద్భుతమైన మార్పులను రావడం జరిగిందన్నారు. ఈ మార్పులకు ధీటుగా నిలవాలంటే సహకార సంఘాలు తమ వ్యూహాలను, వ్యాపార విధానాలను సమూలంగా మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



అలాంటి సందర్భంలో వినూత్న సహకార వ్యాపార నమూనాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, డిజిటలైజేషన్లో సహకార సంఘాల కార్యకలాపాలు చాలా వేగంగా నడుస్తున్నాయన్నారు. వీటిని ఆదర్శంగా తీసుకొని అన్ని సహకార సంఘాలు ప్రపంచ పోటీతత్త్వానికి ధీటుగా పనిచేయాలని అప్పుడే సహకార రంగాల్లో అభివృద్ధి బాటలో పయనిస్తాయని తెలియజేశారు.భారత ప్రభుత్వం సహకారాలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం, సహకార సంఘాలు కంప్యూటరైజేషన్, బహుముఖ సహకారాలను ప్రోత్సహించడం వంటి చర్యలు తీసుకోవడంతో దేశంలో సహకార సంఘాలు, సంస్థలు అంతర్జాతీయ స్థాయిలో ధీటుగా పోటీనిచ్చే అవకాశం కలదని తెలియజేశారు. జిల్లా సహకార అధికారి ఎం.బి. మురళీమోహన్ మాట్లాడుతూ... సహకార రంగం కేవలం వ్యవసాయం లేదా గ్రామీణ రంగానికే పరిమితం కాకుండా ఫిన్లాక్, ఇ-కామర్స్, హెల్త్కేర్, లాజిస్టిక్స్ వంటి కొత్త రంగాల్లోకి ప్రవేశిస్తోందని. ఇవి క్లౌడ్ ఆధారంగా అకౌంటింగ్ ఆన్లైన్ మెంబర్ పోర్టల్స్ ఏ.ఐ ఆధారిత ఫైనాన్షియల్ విశ్లేషణ బ్లాక్ చెయిన్ ఆధారిత లావాదేవీలు ఇవి పారదర్శకత, జవాబుదారితనం, త్వరిత నిర్ణయ సామర్థ్యాన్ని పెంచుతున్నాయన్నారు. అనంతరం హాజరైన శిక్షణార్థులతో కలిసి సహకార ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో డి.సి.ఎం %ఢ% సి.ఏ శిక్షణార్థులు, సహకార శాఖ అధికారులు, వివిధ సహకార సంఘాల సి.ఇ.ఓలు, శిక్షణ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి వేడుకల్లో పాల్గొనడానికి పుట్టపర్తికి విచ్చేసిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి





పుట్టపర్తి కదిలించే వార్త, నవంబర్ 21 : భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి వేడుకల్లో పాల్గొనడానికి పుట్టపర్తికి విచ్చేసిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర గంగాధరరావు ఫడ్నవిస్ ని శ్రీనివాస గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి. అనంతరం బాబా వారి మహా సమాధిని దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## పుట్టపర్తి విచ్చేసిన భారతదేశ జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్పర్సన్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి



పుట్టపర్తి కదిలించే వార్త, నవంబర్ 21 : భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి సందర్భంగా పుట్టపర్తి విచ్చేసిన భారతదేశ జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్పర్సన్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి రామసుబ్రమణియన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

## జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థినిలకు హొసూరు వరకు ప్రత్యేక రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేసిన అంబికా ఫౌండేషన్..!

ఉద్యోగ అవకాశాల దిశగా తొలి అడుగువేసే ఈ యువతకు ఇలాంటి సహాయాన్ని అందించినందుకు అభ్యర్థినిల హర్షం వ్యక్తం.




అనంతపురంకదిలించే వార్త, నవంబర్ 21 : ఇటీవల అంబికా ఫౌండేషన్ మరియు దగ్గుపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో మొత్తం 82 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారు. వారిలో మొట్టమొదటి బ్యాచ్కు చెందిన 20 మంది అభ్యర్థులను నిన్నటి రోజున ప్రత్యేక బస్లో అనంతపురం నుండి హొసూర్లోని %యుఖ జుశ్రీవష్తీశీఅఱఎం మీఱఅబటుఖ్బతీఱఅస్త్ర ూజ. ్ూ%. కంపెనీకి పంపించడం జరిగింది. ఈ ప్రత్యేక రవాణా సౌకర్యాన్ని అంబికా ఫౌండేషన్ ఏర్పాటు చేయడం విశేషం. ఉద్యోగ అవకాశాల దిశగా తొలి అడుగువేసే ఈ యువతకు ఇలాంటి సహాయాన్ని అందించినందుకు వారు హర్షం వ్యక్తం చేశారు. మిగిలిన ఎంపికైన అభ్యర్థులను కూడా త్వరలోనే మరో బ్యాచ్గా పంపించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఉద్యోగ అవకాశాలను అందిస్తూ, యువత భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న అంబికా ఫౌండేషన్కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఈ నెల 22, 23 తేదీల్లో పుట్టపర్తిలో పర్యటించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి కదిలించే వార్త, నవంబర్ 21 : ఈ నెల 22, 23 తేదీల్లో పుట్టపర్తిలో పర్యటించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లి 22 తేదీ ఉదయం 8.15 గంటలకు విజయవాడ నుంచి పుట్టపర్తికి వెళ్లనున్న సీఎం లి 10.30 గంటలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు స్వాగతం పలకనున్న ముఖ్యమంత్రి 11 గంటలకు ప్రశాంతి నిలయంలో రాష్ట్రపతి ముర్ముతో కలిసి భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో పాల్గొననున్న సీఎం మధ్యాహ్నం 12.20 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయంలో రాష్ట్రపతి ముర్ముకు వీడ్కోలు పలకనున్న సీఎం అనంతరం 3.50 గంటలకు ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ కు స్వాగతం పలుకనున్న ముఖ్యమంత్రి సాయంత్రం 4 గంటలకు శ్రీసత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవానికి ఉపరాష్ట్రపతితో కలిసి హాజరుకానున్న సీఎం చంద్రబాబు రాత్రికి పుట్టపర్తిలోనే బసచేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 23 తేదీ ఆదివారం 9 గంటలకు శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొననున్న ముఖ్యమంత్రి పుట్టపర్తి నుంచి బయల్దేరి మధ్యాహ్నం 1 గంటకు ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి తిరిగి రానున్న సీఎం చంద్రబాబు

## వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి




వరంగల్ కదిలించే వార్త, నవంబర్ 21 : తెలంగాణ రాష్ట్ర 11 వ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్స్ 2025-2026 పురుషుల, మహిళల విభాగంలో జరుగుతున్న పోటీలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి హనుమకొండలోని కాకతీయ విశ్వ విద్యాలయం (కేయుసి) గ్రౌండ్ లో వెయిట్ లిఫ్టింగ్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో క్రీడలకు ముఖ్యమంత్రి ఎంతో ప్రోత్సహం అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాల కోసం, ఉన్నత విద్య కోసం క్రీడా రిజర్వేషన్లు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో క్రీడా మౌలిక వసతుల కల్పన కు కృషిచేస్తున్నామన్నారు. తెలంగాణ క్రీడాకారులు మంచి ప్రతిభను కనబరచి దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు.

## జిల్లా వ్యాప్తంగా పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమాలు



రాయచోటి, క్రైమ్, కదిలించే వార్త, నవంబర్ 21: అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లాలోని పోలీసు అధికారులు ప్రజలతో మమేకమై వివిధ అంశాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలకు నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన సమాచారం అందించబడింది. ఇళ్లల్లో, వీధుల్లో దొంగతనాలు, చైన్ స్నాచింగ్లు జరగకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తల గురించి వివరించారు. సురక్షిత ప్రయాణం కోసం ట్రాఫిక్ నిబంధనలు



పాటించడం యొక్క ఆవశ్యకతపై ప్రజలను చైతన్యపరిచారు. దృష్టి మరల్చి చేసే మోసాల గురించి ప్రజలకు వివరించి, అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పెరుగుతున్న సైబర్ మోసాలు ఆన్లైన్ ఆర్థిక లావాదేవీల్లో పాటించాల్సిన భద్రతా చర్యల గురించి ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, వాటి వల్ల కలిగే నష్టాలను గురించి, మరియు వాటిని అరికట్టడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి తెలియజేశారు. జిల్లాలో ఏవైనా అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. జిల్లాలోని శాంతి భద్రతలను పరిరక్షించడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నేర రహిత సమాజం కోసం పోలీసులు ఎల్లప్పుడూ కృషి చేస్తారని తెలిపారు.

## ఉద్యోగులపై కేంద్ర, రాష్ట్ర పాలకుల కక్ష




మన్మోహన్సింగ్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 2014 సాధారణ ఎన్నికల ముందు (2014 ఫిబ్రవరిలో) ఏడవ వేతన సంఘాన్ని నియమించింది. ఆ సంఘం 2015 నవంబర్లో నివేదిక సమర్పించింది. 2014లో కొలువైన బీజేపీ ప్రభుత్వం 2016 జూన్లో దాన్ని క్యాబినెట్లో ఆమోదించి, 01-01-2016 నుంచి అమలుచేసింది. భారతదేశంలో వేతన సంఘాలను ఏర్పాటు చేసేటప్పుడు ప్రభుత్వమే అనేక కట్టుబాట్లను (%వతీఎం శీట =వటవతీవఅెవ - ఎశీ=%) తీసుకురావడం, ఆర్థిక భారం పేరిట సిఫారసులకే పరిమితం చేయడం సాధారణ ప్రక్రియగా మారిపోయింది. దీనివల్ల ఉద్యోగులు, పెన్షనర్ల జీవన ఖర్చుకు అనుగుణంగా వేతనాలు / పెన్షన్లు పెరగకుండా కోట్లాది మంది ఆర్థిక ఇక్కట్లకు గురవుతున్నారు. ఎనిమిదవ వేతన సంఘం విషయంలోనూ ఇదే పద్ధతి కనిపిస్తున్నది. 8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేస్తామని 2024 జూలై 16న ఢిల్లీ శాసనసభ ఎన్నికల సమయంలో కేంద్రం ప్రకటించింది. కానీ, ఆ ప్రకటన వెలువడ్డాక 15 నెలల వరకు (2024 జూలై నుంచి 2025 అక్టోబర్ వరకు) ఏర్పాటు చేయలేదు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని 2025 అక్టోబర్ 28న క్యాబినెట్లో ఆమోదించి, నవంబర్ 3న సంబంధిత గెజిట్ నోటిఫికేషన్ను కేంద్రం జారీచేసింది. ఇప్పుడు కమిషన్కు 18 నెలల గడువిచ్చారు. అంటే 2027 మే/జూన్లో ఆ నివేదిక వస్తుంది. ఒకవేళ 2028 జనవరి 1 నుంచి అమలవుతుందని అనుకున్నా, సుమారుగా 4245 నెలల ఆలస్యం అవుతుంది! ఈ ఆలస్యం వల్ల దాదాపు 50 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 70 లక్షల మంది పెన్షనర్లు, కేంద్ర వేతనాలను అనుసరించే 22 రాష్ట్రాల్లోని దాదాపు 1.8-2 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు భారీగా నష్టపోతారు. పనిచేసే ఉద్యోగుల కంటే పెన్షనర్ల ఖర్చు ఎక్కువ అని కేంద్రప్రభుత్వం ఒకవైపు చెప్తున్నది. 202526 బడ్జెట్లోనే పెన్షన్లకు రూ.2.35 లక్షల కోట్లు, జీతాలకు రూ.2.55 లక్షల కోట్లు కేటాయించారు. రెండూ దాదాపు సమానంగానే ఉన్నాయి. అయినా 8వ వేతన సంఘం పెన్షనర్ల ప్రయోజనాలను తగ్గించేలా ప్రభుత్వం నిబంధనలు విధించే అవకాశం కనిపిస్తున్నది. అంతేకాదు, 2026 జనవరి 1కి ముందు రిటైర్ అయినవారికి పూర్తి డీఏ (కరువు భత్యం) ఇవ్వకుండా, లేదా ఇతర సంక్షేమ పథకాల నుంచి మినహాయించేందుకు ప్రభుత్వం చట్ట సవరణలకు ప్రయత్నిస్తున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బీజేపీ ప్రభుత్వం 2025 మార్చి 25న పార్లమెంట్లో ఆమోదం తెలిపిన ఫైనాన్స్ బిల్లు 2 నిబంధనలను సవరించి.. 2026 జనవరి ఒకటి కంటే ముందే రిటైర్ అయిన ఉద్యోగులకు ఎనిమిదవ వేతన సిఫారసులు వర్తించకుండా చర్యలు తీసుకునే అధికారం కేంద్రం తీసుకున్నది. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో ఎలాం టి పెన్షన్ హెచ్చింపు లేకుండా కోట్లాది కుటుంబాలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. పెన్షనర్లు, ఉద్యోగులను ఇప్పటికే వివిధ రకాలుగా విభజించింది. ఇది కోట్లాది మంది పొట్ట కొట్టడం తప్ప మరొకటి కాదు. ఇలాంటి చర్యలను ఉద్యోగ, పెన్షనర్ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. రాజకీయ లబ్ధి కోసం ఉద్యోగుల డిమాండ్లపై ఎన్నికల సమయంలోనే చర్యలు తీసుకోవడం, మిగతా సమయంలో కాలయాపన చేయడం దురదృష్టకరం. దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన ఉద్యోగులు, పెన్షనర్ల పట్ల నిజమైన సానుకూల దృక్పథం చూపించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉన్నది. మరోవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల బాధ వర్ణనాతీతం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉద్యోగులకు ఆరు నెలల్లో పీఆర్సీ ఇస్తామని, కరువు భత్యం చెల్లిస్తామని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని, హెల్త్ కార్డులు ఇస్తామని ఆ పార్టీ నేతలు హామీ ఇచ్చారు. కానీ, రెండేండ్లు గడుస్తున్నా పీఆర్సీ అమలుపై ఎలాంటి స్పష్టత ఇవ్వడం లేదు. దేశంలోనే కరువు భత్యం బకాయిలు అత్యధికంగా పెండింగ్ ఉన్న రాష్ట్రంగా తెలంగాణ ఉండటం దారుణం. హెల్త్ కార్డులు, సీపీఎస్ రద్దు లాంటి అంశాలపై ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. అయినా పాలకుల్లో ఉలుకు పలుకు లేదు. రాష్ట్రంలో రిటైర్ అయిన ఉద్యోగుల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. 2024 మార్చి నుంచి రిటైర్ అయిన ఉద్యోగులకు రావలసిన పెన్షన్ బకాయిలతో పాటు తమ అవసరాల కోసం దాచుకున్న సొమ్మును కూడా ఇవ్వకుండా సర్కార్ వేధిస్తున్నది. రెండేండ్లుగా తమకు రావలసిన డబ్బులు ఇవ్వకపోవడంతో 26 మంది పెన్షనర్లు మానసిక క్షోభతో అనారోగ్యానికి గురై మృతిచెందడం తీవ్రంగా కలచివేస్తున్నది. వందలాది మంది పెన్షనర్లు లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి న్యాయస్థానాలను ఆశ్రయించారు. వారికి అనుకూలంగా తీర్పులు వచ్చినా ప్రభుత్వం మాత్రం కనికరించకుండా కాఠిన్యాన్ని ప్రదర్శించింది. ఉద్యోగ సంఘాల నాయకులు అనేక సందర్భాల్లో ముఖ్యమంత్రితోపాటు చాలామంది మంత్రులను కలిసి, సమస్య తీవ్రతను వివరించి, పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కానీ, ప్రభుత్వం తూతూమంత్రంగా మంత్రులు, అధికారుల కమిటీలు వేసి కాలయాపన చేస్తున్నది. ఉద్యమ కార్యాచరణ కోసం ముందుకెళ్తే బెదిరింపులకు దిగుతున్నట్టు, హెచ్చరికలు జారీచేస్తూ సంఘాలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చివరకు పెన్షనర్ల జేఏసీని ఏర్పరుచుకొని నవంబర్ 17న ధర్నా నిర్వహించి ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. అయినా ప్రభుత్వం మాత్రం స్పందించకపోవడం శోచనీయం. కేసీఆర్ ప్రభుత్వం పదేండ్లలో అనేక సమస్యలు పరిష్కరించి రెండు పీఆర్సీలు 73 శాతం ఫిట్మెంట్ ఇచ్చింది. సకాలంలో పీఆర్సీ వేసి 5 శాతం మధ్యంతర భృతి అమలు చేసింది. కరోనా వల్ల వచ్చిన ఆర్థిక మాంద్యం కారణంగా ఒకటవ తేదీన వేతనాలు ఇవ్వడంలో కొంత జాప్యం జరిగింది. కానీ, ఇప్పుడు కొంతమందికే ఒకటవ తేదీన జీతాలు ఇస్తూ, 4.17 లక్షల మంది కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఇతర ఉద్యోగులకు నెలల తరబడి వేతనాలు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వేధిస్తున్నది. ఈ నేపథ్యంలో తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై పోరాడేందుకు బలమైన ఉద్యమ కార్యాచరణను రూపొందించాల్సిన అవసరం ఉంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు (బడే భాయ్, చోటే భాయ్) అవలంబిస్తున్న ఉద్యోగ, పెన్షనర్ల వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాల ఉద్యోగులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి. పోరాడితే పోయేదేమీ లేదు, మన సమస్యలు తప్ప.

## ఎన్నికల బహిష్కరణతోనే కాంగ్రెస్పై ఒత్తిడి



బీసీ రిజర్వేషన్ల అమలు విషయంలో ప్రభుత్వాల నిర్లక్ష్యం, హామీలను నీరుగార్చడం వంటివి పెచ్చరిల్లడంతో స్థానిక సంస్థల ఎన్నికల బహిష్కరణకు బీసీలు సిద్ధపడుతున్నారు. అయితే, ఇక్కడ మనం బీసీ రిజర్వేషన్ల అమల్లో ప్రభుత్వ వైఫల్యం, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో పారదర్శకతపై అనుమానాలు, స్థానిక ఎన్నికల బహిష్కరణకు సంబంధించి న్యాయసమ్మతిని విమర్శనాత్మకంగా విశ్లేషించుకోవాలి. బీహార్ ఎన్నికల్లో అవకతవకలు జరిగినట్టు వస్తున్న ఆరోపణలు ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసింది. బీహార్ ఎన్నికలే కాదు, దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ఇప్పుడు అనుమానం కలుగుతున్నది. కేంద్ర ఎన్నికల కమిషన్లో బీజేపీ అనుకూలుర నియామకం, ఈవీఎంల మానిప్యులేషన్, దొంగ ఓట్లు తదితర ఆరోపణలున్నాయి. ఇవి బీహార్లో బీజేపీ విజయానికి కారణాలని విమర్శకులు చెప్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రస్థాయిలో ఎన్నికల సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం తన అధీనంలో ఉంచుకోవడం పెద్దగా ఆశ్చర్యం కలిగించడం లేదు. ఇది ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతం లేని వాతావరణాన్ని సృష్టిస్తున్నది. తమ ఓటుహక్కు సరిగ్గా వినియోగించబడుతుందనే నమ్మకాన్ని బీసీ సామాజికవర్గాలు కోల్పోయాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల బహిష్కరణ ఒక నిరసన రూపంగా ఉద్భవిస్తున్నది. విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం (వాస్తవానికి 56 శాతం కంటే ఎక్కువే ఇవ్వాలి) రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అయితే, సరైన విధానాన్ని అనుసరించకపోవడంతో రిజర్వేషన్ల జీవోను కోర్టులు తిరస్కరించాయి. ఈ నేపథ్యంలో పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ కొత్త నాటకానికి తెరలేపింది. పార్టీపరంగా రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి కొన్ని బీసీ సంఘాలను కాంగ్రెస్ లోబర్చుకున్నది. ఇది బీసీ సమాజాన్ని మోసగించడమే. ఓట్లు కొల్లగొట్టేందుకు గతంలోనూ కాంగ్రెస్ పార్టీ ఇలాంటి ఎన్నో హామీలిచ్చింది. కానీ, వాటిని అమలు చేయకుండా కాలయాపన చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తమ రాజకీయ హక్కుల సాధన కోసం బీసీ సమాజం ఎన్నికలను బహిష్కరించడం ఒక సహేతుకమైన నిర్ణయంగా కనిపిస్తున్నది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజాస్వామ్య పాలనకు కీలకమే. కానీ, స్థానిక ఎన్నికల్లో న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించకపోవడం, రిజర్వేషన్ల వాగ్దానాన్ని అమలు చేయకపోవడం వంటివి బీసీలను నిరాశపరిచాయి. ఈ తరుణంలో బీసీ సమాజం అసంతృప్తిని, నిరసనను వ్యక్తం చేసే శక్తివంతమైన సాధనంగా ఎన్నికల బహిష్కరణ మారింది. ఈ బహిష్కరణ ద్వారా రిజర్వేషన్ల అమలుకు చట్టపరమైన మార్గాలనే అన్వేషించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావచ్చు. ఈ బహిష్కరణతో స్థానిక సంస్థల ఎన్నికల న్యాయబద్ధతపై ప్రభుత్వం అనేక ప్రశ్నలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అంతేకాదు, బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా, బీసీలు దూరంగా ఉండే ఈ ఎన్నికలు దేశం దృష్టిని ఆకర్షిస్తాయి. దీనిపై ప్రజాస్వామ్యయుత చర్చ కూడా జరుగుతుంది. దీంతో బీసీ రిజర్వేషన్లను చట్టంలో నిక్షిప్తం చేసే దిశగా ఒత్తిడి పెరుగుతుంది. రిజర్వేషన్ల అమలుకు కోర్టులు అభ్యంతరం తెలిపాయనేది ఉత్త అబద్ధపు ప్రచారమే. వాస్తవానికి రాజ్యాంగానికి లోబడి చట్టం చేస్తే కోర్టులు జోక్యం చేసుకోలేవు. అంటే, చట్టం చేయకుండా ఉద్దేశపూర్వకంగా బీసీ రిజర్వేషన్లను ప్రభుత్వం అడ్డుకున్నదని అర్థమవుతూనే ఉన్నది. ఇప్పటికైనా సీరియస్గా పరిగణించి బీసీ రిజర్వేషన్లను చట్ట పరిధిలోకి తీసుకురావడానికి నిజాయితీతో కృషి చేయాలి. లేకపోతే బీసీ సమాజం అసంతృప్తి మరింత తీవ్రమై ప్రజాస్వామ్యానికి మరిన్ని సవాళ్లు ఎదురయ్యే ప్రమాదమున్నది.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710